


కుర్చీ దొరకడం అంత ఈజీ కాదు.. డీకే శివకుమార్ వ్యాఖ్య

AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక



ఢిల్లీలో కూలిన బహుళ అంతస్తుల భవనం.. శిథిలాల కింద చిక్కుకున్న నివాసితులు

సంపుటి : 03 సంచిక : 154 ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, ఆదివారం 13-07-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

## ట్రాక్టర్ లాక్కొచ్చి చేసిన ట్రిక్స్ డ్రోన్ కెమెరాల్లో బయటపడ్డాయి



- సిట్ దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయన్న పయ్యావుల
- ఐఐటీ ప్రొఫెషనల్స్ తో బాక్సులకు బాక్సుల డబ్బులు తరలించారని ఆరోపణ
- బుగ్గన బుర్రకథలు ఆపాలని హితవు

ఏపీ లిక్కర్ స్కామ్ పై రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మద్యం కుంభకోణానికి మిగతా 2లో

ఎందరు పిల్లలుంటే అంత సంతోషమని ఆ సినిమాలో చూపించారు: సీఎం చంద్రబాబు

జీఎస్టీ వసూళ్లపై సీఎం చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు.

. ఉండవల్లి సీఎం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కేంద్ర-రాష్ట్ర జీఎస్టీ అధికారుల సమన్వయ పాల్గొన్న ఆయన రాష్ట్రం దేశంలోనే రోల్ మోడల్గా ఉండాలని సూచించారు.

ప్రపంచ జనాభా ఎదినోత్సవంపై అమరావతిలో సమ్మిట్

డేటా అనలిటిక్స్ లాంటి టెక్నాలజీని వినియోగించాలని చెప్పారు

దేశ సంపదను పెంచడంతో పాటు ఆ డబ్బును ప్రజల సంక్షేమం, అభివృద్ధికి వినియోగించాలని సూచించారు.

### జీఎస్టీ వసూళ్లలో దేశానికి

# ఏపీ రోల్మోడల్గా ఉండాలి

**జనాభా నియంత్రణ కాదు.. నిర్వహణ చేయాలి: సీఎం చంద్రబాబు**

**ఆ డబ్బును ప్రజల సంక్షేమం, అభివృద్ధికి వినియోగించాలి**

జీఎస్టీ వసూళ్లపై సీఎం చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. ఉండవల్లి సీఎం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కేంద్ర-రాష్ట్ర జీఎస్టీ అధికారుల సమన్వయ పాల్గొన్న ఆయన రాష్ట్రం దేశంలోనే రోల్ మోడల్గా ఉండాలని సూచించారు . మిగతా 2లో



## కేసులు పెట్టించినా, జైల్లో పెట్టించినా భయపడబోం



- పోలీసులు రౌడీల్లా వ్యవహరిస్తున్నారుఅంబటి రాంబాబు వివాదాస్పద్ వ్యాఖ్యలు
- సత్తెనపల్లి పట్టణ పోలీస్ స్టేషన్లో విచారణకు హాజరు సత్తెనపల్లి పట్టణ పోలీస్ స్టేషన్కు వధ్యంబటి రాంబాబు
- పోలీసుల మాదిరిగా కాకుండా రౌడీల్లా వ్యవహరిస్తున్నారని వైకాపా నాయకుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.

## జులై 15న భారత్‌లో టెస్లా తొలి షోరూం ప్రారంభం..!

ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన లగ్జరీ ఎలక్ట్రిక్ కార్ల తయారీ దిగ్గజం టెస్లా భారత్‌లో అడుగుపెట్టేందుకు సిద్ధమవుతోంది.



ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన లగ్జరీ ఎలక్ట్రిక్ కార్ల తయారీ దిగ్గజం టెస్లా భారత్‌లో అడుగుపెట్టేందుకు సిద్ధమవుతోంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో తొలి షోరూం ప్రారంభించనున్నట్లు తెలిసింది. మిగతా 2లో

## కెనడాపై 35 శాతం టారీఫ్ విధించిన ట్రంప్

ప్రతీకార సుంకాలతో ప్రపంచ దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విరుచుకుపడుతున్నాడు.



వాషింగ్టన్: ప్రతీకార సుంకాలతో ప్రపంచ దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విరుచుకుపడుతున్నాడు. మిగతా 2లో

### తులం బంగారం హామీ

## ఏమైందో చెప్పాలి



- ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఎమ్మెల్యే కృష్ణారావు
- అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ ఎన్నో హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిందని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు విమర్శించారు. ఆడపిల్లల పెళ్లికి రూ.లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామన్న హామీ ఏమైనట్టు ఆయన ప్రశ్నించారు.

హైదరాబాద్: అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ ఎన్నో హామీలను ఇచ్చి మిగతా 2లో

హైదరాబాద్ కేంద్రంగా 200 అమెరికా కంపెనీలు పనిచేస్తున్నాయి: సీఎం రేవంత్రెడ్డి

ప్రభుత్వ పాఠశాలల్లో అక్షర జ్యోతులు వెలుగుతున్నాయి: సీఎం రేవంత్

తాజ్ కృష్ణ హెూటల్‌లో అమెరికా స్వాతంత్ర్య వేడుకలు

కాన్సులేట్ జనరల్ జెన్నీఫర్ లార్సన్‌తో కలిసి పాల్గొన్న ముఖ్యమంత్రి

భారత్-అమెరికా మధ్య సంబంధాలు క్రమంగా పెరుగుతున్నాయన్న ముఖ్యమంత్రి

ప్రభుత్వ పాఠశాలల్లో భారీ సంఖ్యలో విద్యార్థులు చేరున్నారు. వీటికి సంబంధించి మీడియాలో వచ్చిన కథనాలను సీఎం రేవంత్రెడ్డి 'ఎక్స్' వేదికగా షేర్ చేస్తూ ప్రభుత్వ టీచర్లు, అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులను అభినందించారు.

"పదేళ్ల చీకట్లను పారదోలి.. ప్రభుత్వ పాఠశాలల్లో అక్షర జ్యోతులు వెలుగుతున్నాయి.

సర్కారు బడికి గత పాలకులు వేసిన తాళాలు బద్దలవుతున్నాయి

పాఠశాలల్లో కనిపిస్తోన్న ఈ గుణాత్మక మార్పు తెలంగాణ భవిష్యత్తు గమనానికి సంకేతం.

ప్రజా ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనం.

### అమెరికా నుంచి అధిక


# పెట్టుబడులు రావాలి

**అమెరికా తెలంగాణల మధ్య స్నేహపూర్వక సంబంధాలు**

**అమెరికా స్ఫూర్తితో తెలంగాణలో అభివృద్ధి**

**రాష్ట్రం, అమెరికా మధ్య సారూప్యతలెన్నో..**

**2035 నాటికి ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ**




హైదరాబాద్: ప్రభుత్వ పాఠశాలల్లో భారీ సంఖ్యలో విద్యార్థులు చేరున్నారు. వీటికి సంబంధించి మీడియాలో వచ్చిన కథనాలను సీఎం రేవంత్రెడ్డి 'ఎక్స్' వేదికగా షేర్ చేస్తూ ప్రభుత్వ టీచర్లు, అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులను అభినందించారు. "పదేళ్ల చీకట్లను పారదోలి.. ప్రభుత్వ పాఠశాలల్లో అక్షర జ్యోతులు మిగతా 2లో

## ఆ పార్టీ నేతలను రప్పా రప్పా జైలులో వేయాలి

కాంగ్రెస్‌వి ఓటు బ్యాంకు రాజకీయాలు

హైదరాబాద్ మహానగరంలోని అక్రమ నిర్మాణాలంటూ కూల్చివేస్తోన్న హైడ్రాను.. ఓల్డ్ సిటీలో అమలు చేయగలరా ? అంటూ రేవంత్ రెడ్డి సర్కార్‌ను నిజామాబాద్ ఎంపీ డి. అర్వింద్ కుమార్ సవాల్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి దమ్ముంటే ఓల్డ్ సిటీలో అడుగుపెట్టగలరా? అని సూటిగా ఆయన్ని సూటిగా ప్రశ్నించారు.



హైదరాబాద్ మహానగరంలోని అక్రమ నిర్మాణాలంటూ కూల్చివేస్తోన్న హైడ్రాను.. ఓల్డ్ సిటీలో అమలు చేయగలరా ? అంటూ రేవంత్ రెడ్డి సర్కార్‌ను నిజామాబాద్ ఎంపీ డి. అర్వింద్ కుమార్ సవాల్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి దమ్ముంటే మిగతా 2లో

## బిహార్ ఎన్నికలకు బీజేపీ కుట్ర



- మహారాష్ట్ర తరహాలోనే ఇప్పుడు బిహార్ ఎన్నికలనూ హైజాక్ చేసేందుకు బీజేపీ కుట్ర పన్నుతోందని లోక్ సభప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఆరోపించారు.
- దీని కోసం ఎన్నికల సంఘం కొత్త కుట్రను ప్రారంభించిందని విమర్శించారు.

### మంత్రి నారా లోకేశ్ మాదిరి

## మీరు కూడా చెడిపోయారా?

**ఏదైనా చేయాలంటే... చీకట్లో కన్నుకొడితే అయిపోవాలి**

ఆ ప్రకటన పచ్చి మోసం ప్రభుత్వంపై పేర్ని నాని సెన్సేషనల్ కామెంట్స్

ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారిన 'రప్పా రప్పా' డైలాగ్

రప్పా రప్పా అంటూ వేలంవెర్రిగా మాట్లాడొదన్న పేర్ని నాని

ఇకపై ముల్లును ముల్లుతోనే తీయాలని శ్రేణులకు సూచన



తోతాపురి మామిడి రైతులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం రూ. 4 మద్దతు ధర మిగతా 2లో

### రాష్ట్రాన్ని గంజాయి రహిత

## ఆంధ్రప్రదేశ్ మార్చుదాం

**నా తండ్రి నాకు ఇచ్చిన ఆస్తి ఇదే**

చదువుకు మించిన ఆస్తి లేదన్న అనిత

తన తండ్రి తనకు ఇచ్చిన ఆస్తి చదువేనని వెల్లడి

అమ్మను ప్రతి ఒక్కరూ గౌరవించాలని సూచన

సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టులు, తప్పుడు పోస్టులు పెట్టేవారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటున్నామని ఏపీ హెూం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు.



సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టులు, తప్పుడు పోస్టులు పెట్టేవారిపై మిగతా 2లో

# మంచి చేసేవారిని ఆశీర్వదించి మీ జీవితాలు బాగుచేసుకోండి : ప్రత్తిపాటి

- గతంలో రూ.4,200కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధిచేసినా కొత్తవారిని నమ్మి, నష్టపోయారు
- యడ్లపాడు మండలంలో రోడ్లు కూడా వేయని చరిత్ర మాజీ అవినీతి మంత్రిది.
- రాష్ట్రాభివృద్ధి.. ప్రజలు మెచ్చే సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యమన్న పవన్ వ్యాఖ్యలపై ప్రజలు ఆలోచించాలి.
- తొలి అడుగులో భాగంగా పలుగ్రామాల్లో రూ.44 లక్షల అభివృద్ధిపనులకు శంఖుస్థాపన చేసిన ప్రత్తిపాటి

**చిలకలూరిపేట జూలై 12 (అఖండ భూమి న్యూస్):** మంచి చేసేవారిని కాదని.. మిమ్మల్ని ముంచేవారిని నమ్మి గతంలో ఎంతో నష్టపోయారని, మరలా ఆ తప్పులు పునరావృతం కాకుండా ప్రజలు ఒకేమాటపై నిలిచి కూటమిప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కోరారు. కొండవీడు కోట ఘాట్ రోడ్డు నిర్మించింది చంద్రబాబేనని, కోటను పర్యాటకంగా అభివృద్ధిచేస్తే చిలకలూరిపేట నియోజకవర్గానికి మంచి పేరు ప్రఖ్యాతులు వస్తాయన్నారు. నాలుగేళ్లలో కొండవీడును మరింత అభివృద్ధి చేస్తానని ప్రత్తిపాటి చెప్పారు.

**రూ.44 లక్షలతో చేపట్టిన సీసీరోడ్లు..డ్రైన్ల నిర్మాణానికి శంఖుస్థాపన**

సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికీ తెలుగుదేశంలో భాగంగా శనివారం ఆయన లింగారావుపాలెం, కోట, సంతపేట, చెంగిజ్ ఖాన్ పేట గ్రామాల్లో పర్యటించారు. తొలుత లింగారావుపాలెంలో దాతల సహకారంతో ఏర్పాటుచేసిన మంచినీటి ప్లాంట్ ను ప్రారంభించిన ప్రత్తిపాటి రూ.13లక్షలతో చేపట్టిన సీసీరోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. అనంతరం కోట గ్రామంలో రూ.8లక్షలతో, చెంగిజ్ ఖాన్ పేటలో రూ.23 లక్షలతో చేపట్టిన సీసీరోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి శంఖుస్థాపనచేసి, ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.

**రూ.4వేల పింఛన్ అందించిన ఘనత**



**కూటమిప్రభుత్వానిది...**

ప్రభుత్వం త్వరలోనే గ్రామాల్లో ఇళ్లులేని పేదలకు ముందుగా స్థలాలు కేటాయించి, తర్వాత ఇళ్ల నిర్మాణం చేపడతుందని ప్రత్తిపాటి చెప్పారు. తల్లికి వందనం సాయం అర్హతకలిగిన ప్రతి తల్లికి అందుతుందని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. త్వరలోనే అన్నదాతాసుఖీభవ, నిరుద్యోగభృతి కూడా అమల్లోకి రానుందన్నారు. ఆగస్ట్ 15 నుంచి మహిళలు ఉచిత బస్సు ప్రయాణాన్ని కూడా ఆనందించవచ్చన్నారు. కూటమిప్రభుత్వం ఏర్పడింది మే నెలలో అయినా, ఏప్రియల్ నుంచే ఇచ్చిన హామీ ప్రకారం నెలకు రూ.4వేల పింఛన్ అందించిందన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలన్న లక్ష్యంతోనే చంద్రబాబు విశ్రాంతి లేకుండా పనిచేస్తున్నారని, ఆయన కష్టాన్ని ప్రజలు గుర్తించాలని ప్రత్తిపాటి సూచించారు.

**పవన్ వ్యాఖ్యలపై ప్రజలు ఆలోచన చేయాలి..**

జగన్ దెబ్బకు కుదేలైన రాష్ట్రాన్ని, సర్వం కోల్పోయిన ప్రజల్ని కాపాడాలంటే చంద్రబాబుకే సాధ్యమన్న పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై ప్రజలు కూడా ఆలోచన చేయాలన్నారు. నియోజకవర్గంలో ముఖ్యంగా యడ్లపాడు మండలంలో రోడ్లు కూడా వేయని గొప్ప చరిత్ర మాజీ అవినీతి మంత్రిదని ప్రత్తిపాటి అసహనం వ్యక్తంచేశారు. రోడ్ల నిర్మాణంలో అలసత్వాన్ని సహించేది లేదని, అధికారులు.. కాంట్రాక్టర్లు సకాలంలో పనులు పూర్తిచేయకుంటే వారిపై కఠినచర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరతానని ప్రత్తిపాటి





స్పష్టంచేశారు. 2014-19 మధ్య నియోజకవర్గ అభివృద్ధికి రూ.4,200కోట్లు టీడీపీ వెచ్చిందని, ప్రజలు పనిచేసేవారిని కాదని, దోచుకునేవారిని నమ్మి ఎంతో నష్టపోయారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. అమరావతి, పోలవరం పూర్తిచేసి ఆ ఫలాలు ప్రజలకు అందించాలన్నదే చంద్రబాబు జీవితాశయమని, అలాంటి నాయకుడికి అండగా నిలవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, కామినేని సాయిబాబు, మద్దూరి శ్రీనివాస్ రెడ్డి, కందిమల్ల రఘురామారావు, పోపూరి వెంకయ్య, తోకల రాజేష్, సిలార్, దుర్గారావు, సుధీర్, ఏనాదుల భాస్కర్, ఏనాదుల ఆంజనేయులు, మాణిక్యారావు, హఫీజ్, అజర్, నూర్ తదితర గ్రామ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# బాబు షూరిటీ భవిష్యత్తు మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



ఎస్ కోట మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు.

**వేపాడ జూలై 12 (అఖండ భూమి న్యూస్):** నాడు ఎన్నికల ముందు బాబు షూటి భవిష్యత్ గ్యారెంటీ అంటూ ప్రజల్లోకి వెళ్లి ఎన్నికల్లో గెలిచిన తర్వాత బాబు చేస్తున్న మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని శృంగవరపుకోట మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రమైన వేపాడ సచివాలయం ఆవరణలో శనివారం మండల పార్టీ అధ్యక్షుడు ముమ్ములూరి జగ్గుబాబు అధ్యక్షతన వైసీపీ మండల విస్తృతస్థాయి సమావేశం



నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలతో రాష్ట్ర ప్రజలను అభివృద్ధి బాటలో నడిపిస్తానన్న చంద్రబాబు ప్రజలను మోసం చేయడమే కాకుండా సంక్షేమ పథకాలను తుంగలో తొక్కుతున్నారన్నారు. కావున బాబు మోసాలను ప్రతి గడపకి తీసుకెళ్లే వారి నష్టపోతున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలని నాయకులకు కార్యకర్తలకు సూచించారు. అలాగే ప్రతి గ్రామంలో ఉత్సాహవంతులైన యువతీ యువకులను 9మంది సభ్యులను ఒక కమిటీ ఏర్పాటు చేయాలని అలాగే ఆ గ్రామంలో ఈ కార్యక్రమం చేపట్టేటప్పుడు ప్రజలను చైతన్యపరిచే బాధ్యత ఆ కమిటీపై ఉందన్నారు. ఈనెల 17న వేపాడ,18న వల్లంపూడిలో బాబి షూరిటీ భవిష్యత్తు మోసాలపై కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.అలాగే రానున్న సంస్థ గత ఎన్నికల్లో ప్రతి గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు దృష్టి సారించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నేత మాజీ డిసిసిబి చైర్మన్ వేచలపు వెంకట చినరామనాయుడు,ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు, జడ్పీటీసీ శానాపతి అప్పారావు,వైస్ ఎంపీపీ అడపా ఈశ్వర రావు, సర్పంచుల సంఘం అధ్యక్షుడు నిరుజోగి వెంకటరావు, ఎంపీటీసీలు ఆకుల సత్యనారాయణ, తొండవరపు వెంకటరమణ, రాయవరపు రాజీవ్,గాడి గంగతల్లి,మాజీ ఏఎంసీ చైర్మన్ మూకల కస్తూరి, మాజీ వైస్ ఎంపీపీ దుల్ల మహేష్, ఆయా గ్రామాల సర్పంచులు మురిపిండి గంగరాజు,గొంప వేమన రాము,పార్టీ నాయకులు కండిపల్లి పెదనాయుడు, నిరుజోగి శ్రీనివాస్, ఆదపరెడ్డి ముత్యాల నాయుడు మెలిపాక రమణ, వంటాకు శ్రీను, కోలా సతీష్ ,భోజంకి శ్రీను, ఉగ్గిన శ్రీను,బల్లంకి కనకరాజు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యం... ఆనందమే ప్రత్తిపాటి ఫౌండేషన్ కు ముఖ్యం : ప్రత్తిపాటి

- పలు ఆసుపత్రులతో కలిసి ప్రత్తిపాటి ఫౌండేషన్ పేదలకు నాణ్యమైన వైద్యసేవలు ఉచితంగా అందిస్తోంది...
- 36 ఉచిత వైద్యశిబిరాలతో లక్షలమందికి కంటిచూపు, ఇతర వైద్యసేవలు అందించింది ..
- త్వరలో తిరుపతి బర్డ్స్ ఆసుపత్రితో కలిసి కీళ్ల మార్పిడి వైద్యశిబిరం...
- వ్యాపారవేత్త అరవిందకుమార్ సాయంతో 42 రకాల వైద్యపరీక్షలుచేసే అత్యాధునిక యంత్రాన్ని తాజాగా ప్రజలకోసం అందుబాటులోకి ..

**చిలకలూరిపేట జూలై 12 (అఖండ భూమి న్యూస్):** ప్రజలకు మెరుగైన కంటివైద్యం అందించించాలన్నసదాశయంతో ప్రభుత్వం కొన్ని వైద్యసంస్థలతో కలిసి మెరుగైన వైద్యసేవలు అందిస్తోందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. శంకర్ నేత్రాలయం వంటి ఆసుపత్రులు ప్రజలకు అందించే సేవల్లో ప్రభుత్వ తోడ్పాటు కూడా ఉందన్నారు. కంటి ఆపరేషన్లు చేయించుకునే ఒక్కో వ్యక్తికి ప్రభుత్వం రూ.2వేల ఆర్థిక సాయం అందిస్తోందని ప్రత్తిపాటి చెప్పారు. ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రత్తిపాటి గార్డెన్స్ లో ఏర్పాటుచేసిన 36వ వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మాజీమంత్రి, 35వ వైద్యశిబిరంలో ఆపరేషన్లు చేయించుకున్న వారికి ఉచిత కళ్లద్దాలు అందించారు. అనంతరం దండమూడి హెల్త్ ఆఫీస్ సర్వీస్ (డీ.హెచ్.ఓ.ఎస్) వారు అందుబాటులోకి తీసుకొచ్చిన అధునాతన వైద్యపరీక్షల యంత్రాన్ని ప్రత్తిపాటి లాంఛనంగా ప్రారంభించారు. యంత్రంతో 42 రకాల వైద్యపరీక్షలు చేయవచ్చని, అతి తక్కువఖర్చుతోనే ప్రజలకు పరీక్షలు నిర్వహిస్తామని డీ.హెచ్.ఓ.ఎస్ డైరెక్టర్ దండమూడి అరవింద్ కుమార్, ఎమ్మెల్యే ప్రత్తిపాటికి తెలియచేశారు.పేదల ఆరోగ్యం కోసం ప్రభుత్వం చేసే సాయంలో కొన్ని స్వచ్ఛందసంస్థలు.. దాతలు భాగస్వాములు కావడం నిజంగా అభినందనీయమన్నారు. ప్రత్తిపాటి ఫౌండేషన్ ఇప్పటివరకు శంకర్ నేత్రాలయం, మణిపాల్, కిమ్స్, సెంటినీ వంటి వైద్యసంస్థలతో కలిసి 36 వైద్య శిబిరాలు నిర్వహించడం జరిగిందన్నారు. కంటి వైద్యశిబిరాల నిర్వహణతోనే











ప్రజలకు ఎక్కువగా మేలు జరుగుతుందన్న ప్రత్తిపాటి, కుల..మతాలకు అతీతంగా పేదలకు సేవచేసే భాగ్యం ఫౌండేషన్ కు దక్కడం గొప్ప విషయమన్నారు. ఇకపై ఫౌండేషన్ నిర్వాహకులు ప్రతి 3 నెలలకు ఒక వైద్య శిబిరం నిర్వహిస్తారని ప్రత్తిపాటి చెప్పారు.

**రూ.700లకే 42 రకాల వైద్యపరీక్షలు.... 20 నిమిషాల్లోనే పూర్తి వివరాలు.**

త్వరలోనే టీటీడీ ఆధ్వర్యంలోని బర్డ్ ఆసుపత్రితో కలిసి ఉచిత కీళ్లమార్పిడి చికిత్సలు కూడా చేయబోతున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ జగదీశ్ నేత్రత్వంలోని బృందం పేదలకు మోకాళ్ల సంబంధిత వైద్యసేవలు అందిస్తుందన్నారు. అరవింద్ కుమార్ 42 రకాల వైద్యపరీక్షలు చేసే యంత్రాన్ని ప్రజలకోసం అందుబాటులోకి తీసుకొచ్చారని, రూ.700లకే అన్నిరకాల వైద్యపరీక్షలు చేయించుకోవచ్చన్నారు. 42 వైద్యపరీక్షల సమాచారం కేవలం 20 నిమిషాల్లోనే రోగుల ఫోన్లకు అందించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ప్రజల ఆరోగ్యపరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని ప్రత్తిపాటి చెప్పారు.

**ప్రజల ఆరోగ్యమే ముఖ్యమనే నాయకుడు ఉండటం పేట ప్రజల అదృష్టం : అరవింద్ కుమార్**

ప్రజల ఆరోగ్యమే మాకు ముఖ్యమనే నాయకుడు మీకు దొరకడం నిజంగా పేట ప్రజల అదృష్టమని, మేం తయారుచేసిన మిషన్ గురించి చెప్పిన వెంటనే ప్రత్తిపాటి సంతోషించారని డీ.హెచ్.ఓ.ఎస్ డైరెక్టర్ అరవింద్ కుమార్ తెలిపారు. అలాంటి మిషన్లు మరిన్ని తయారుచేసి గ్రామీణ ప్రజలకు ఉచితంగా వైద్యపరీక్షలు చేయాలని ప్రత్తిపాటి చెప్పడం చాలా సంతోషం కలిగించిందని అరవింద్ కుమార్ చెప్పారు. కార్యక్రమంలో శంకర్ ఆసుపత్రి శ్రీనివాసరావు, డాక్టర్ సుధీర్, మాజీ ఎమ్మెల్యే కందిమళ్ళ జయమ్మ, డాక్టర్ ముద్దన రమేష్, టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ టీడీపీ కరీముల్లా, జవ్వాజి మధన్, పఠాన్ సమాధ్ ఖాన్, మద్దుమలా రవి కందుల రమణ, కంచర్ల శ్రీనివాసరావు, మారెళ్ళ అప్పారావు, పట్టణ సిఐ రమేష్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# " ప్రజా దర్బార్ " లినిర్వహించిన ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి




**పార్వతి పురం మన్యం జిల్లా ప్రతినిధి జూలై 12 (అఖండ భూమి న్యూస్):** దత్తి మహేశ్వరరావు ప్రజా సమస్యలు తెలుసుకుని ఆ సమస్యలు పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యురాలు తోయకలి జగదీశ్వరి అన్నారు. శనివారం నాడు క్యాంప్ కార్యాలయం గుమ్మలక్ష్మీపురంలో ప్రజా దర్బార్ నిర్వహించడం జరిగింది. ఈ ప్రజా దర్బార్ కు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి ప్రజలు వచ్చి మంచినీటి, రోడ్డు సౌకర్యం తదితర సమస్యలు తెలుపుతూ వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. సమస్యలు విన్న ఎమ్మెల్యే సమస్యల గురించి సంబంధిత అధికారులకు తెలియజేస్తూ సమస్యలు వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. సమస్యలు త్వరగా పరిష్కరించడానికి నా వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసి చైర్పర్సన్ కద్రక కళావతి, తెలుగు యువత అధికార ప్రతినిధి కోలా రంజిత్ కుమార్, గుమ్మలక్ష్మీపురం, కురుపాం మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్, కలిసేటి కొండయ్య, తదితరులు ఉన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు కురుపాం నియోజకవర్గ శాసనసభ్యులు తోయక జగదీశ్వరి



**పార్వతీపురం మన్యం జిల్లా ప్రతినిధి జూలై 12 (అఖండ భూమి న్యూస్):** దత్తమహేశ్వరరావు జియ్యమ్మవలస, కురుపాం మండలంలో జియ్యమ్మవలస గ్రామానికి చెందిన రాయల సంతోషి కుమారి, రాయల రామలక్ష్మి, కురుపాం గ్రామానికి చెందిన గౌడు ధనుష్ అనారోగ్యానికి గురైన విషయం ఎమ్మెల్యే గారి దృష్టికి రావడంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రాయల సంతోషి కుమారి కి 30,786/- , రాయల రామలక్ష్మి కి 30,000/-, గౌడు ధనుష్ కి 66,255/- రూపాయల ఆర్థిక సహాయం అందేలా కృషిచేసి, ఈరోజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆ చెక్కును ప్రభుత్వ విప్ %ఁ% కురుపాం ఎమ్మెల్యే శ్తోయక జగదీశ్వరి అందజేశారు. కార్యక్రమంలో ఏఎంసి చైర్పర్సన్ కద్రక కళావతి, తెలుగు యువత అధికార ప్రతినిధి కోలా రంజిత్ కుమార్ గుమ్మలక్ష్మీపురం, కురుపాం మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్, కలిసేటి కొండయ్య, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వడ్డీ ఏసుబాబు కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన తలపంటి బుజ్జి



**శంఖవరం, జూలై 12 (అఖండ భూమి న్యూస్):** నెల్లిపూడి గ్రామానికి చెందిన వడ్డీ ఏసుబాబు తల్లి ఇటీవల మృతి చెందగా, విషయం తెలుసుకున్న శంఖవరం మండలం జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు తలపంటి బుజ్జి శనివారం బాధితకుటుంబాన్ని పరామర్శించి, వారికి నిత్యవసర సరుకులు,బియ్యం,తన వంతు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా బుజ్జి మాట్లాడుతూ తన స్వగ్రామం నెల్లిపూడి లో నిరుపేదలకు ఎవరికి కష్టం వచ్చినా అండగా నిలబడతానని,తన వంతు ఆర్థిక సాయం అందించిఆదుకుంటానని భరోసా ఇచ్చారు. జనసేన నేత తలపంటి బుజ్జి గత కొన్ని నెలలుగా గ్రామంలో సేవా కార్యక్రమాలు అందిస్తూ, ప్రజల కష్ట,సుఖాల్లో పాలు పంచుకుంటూ వస్తున్నారు.ఈ కార్యక్రమంలో జనసైనికులు సిల్లి పంపరాజు, శివకోటి ప్రసాద్,నొక్కి బాబు,తలపంటి వీరబాబు, పీర్ల నాని, మద్దిల బాబ్జి,బొడ్డు రాజా, జానుబాబు,తాతబ్బాయి,తదితరులు పాల్గొన్నారు.

# చిన గుడిపాలలో పశుగ్రాస వారోత్సవాలు.



పశువైద్యాధికారిణి కే.గాయత్రి.

**వేపాడ జూలై 12 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని చినగుడిపాల గ్రామంలో పశుగ్రాస వారోత్సవాలు శనివారం నిర్వహించడం జరిగిందని మండల పశువాధ్యాధికారిణి కే.గాయత్రి తెలిపారు.పశుగ్రాస వారోత్సవాలలో భాగంగా చినగుడిపాల గ్రామ పాడి రైతులకు పశు గ్రాసం పెంపకం వలన కలిగే లాభాలు,పశుగ్రాస ప్రాముఖ్యత, పశుగ్రాస పెంపకం కోసం ప్రభుత్వం రాయితీపై అందిస్తున్న పథకాలపై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా పశువులకు ఉచిత పశు గర్భకోశ ఆరోగ్య శిబిరం నిర్వహించి 22 మంది పాడి రైతులకు చెందిన 27పశువులకు వైద్య సేవలు అందించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోజంకి రామానాయుడు వేపాడ పశువైద్య సిబ్బంది, పశుసంవర్ధక సహాయకులు పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడికి సీఎం సహాయనిధి భరోసా

ఎస్ కోట ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి.



**వేపాడ జూలై 12 (అఖండ భూమి న్యూస్):** పేద ప్రజలకు మరింత చేరువగా నాణ్యమైన వైద్యాన్ని అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి పేర్కొన్నారు. శనివారం లక్కవరపుకోటలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 15 మంది లబ్ధిదారులకు రూ.11లక్షల 9వేల 363లు. సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి మాట్లాడుతూ "వైద్య ఖర్చులు భారమైన ప్రతి పేదవాడికి సీఎం సహాయ నిధి ఎంతగానో భరోసా ఇస్తుందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహృదయంతో పేద ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి, రాష్ట్ర వ్యాప్తంగా ఆరోగ్యశ్రీ వర్తించని అనేకమంది పేదలకు సీఎం సహాయ నిధి ద్వారా సహాయాన్ని అందిస్తున్నారని తెలిపారు.కూటమి ప్రభుత్వం తరపున పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ళ బాలాజీ అప్పల రాంప్రసాద్, ఎస్ కోట మండల పార్టీ అధ్యక్షులు జీఎస్ నాయుడు,గొరపల్లి రాము,ఏఎంసీ చైర్మన్ చొక్కాకుల మల్లు నాయుడు, మాజీ జెడ్పిటీసీ లు కరెడ్ల ఈశ్వరరావు,కోళ్ల శ్రీను కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# ఆంధ్రప్రదేశ్ ట్రాన్కో క్రికెట్ జట్టు కెప్టెన్‌గా అడబాల

క్రికెటర్‌గా రాణిస్తున్న లైన్ మెన్.



**ఆలమూరు,జూలై 12(అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ట్రాన్కో, జెన్కో, డిస్కం క్రికెట్ జట్లు కెప్టెన్‌గా తూర్పుగోదావరి జిల్లా కడియం మండలం దుళ్ల లైన్ మెన్ అడబాల శ్రీ రామకృష్ణ ఎంపికయ్యారు. ఈ మేరకు ఏపీ ఎలక్ట్రిసిటీ కార్పొరేషన్ స్పోర్ట్స్ కౌన్సిల్ ఉత్తర్వులు ఇచ్చింది. మొత్తం 20 మందిని జట్టుకు ఎంపిక చేయగా అందులో కెప్టెన్‌గా అడబాల, వైస్ కెప్టెన్‌గా విశాఖపట్నం చెందిన టి.అభిషేక్ ను ఎంపిక చేశారు. ఆలమూరు మండలం చెముడులంక (గాంధీనగరం) గ్రామానికి చెందిన ఈయన బాల్యం నుంచి క్రికెట్‌లో రాణించేవారు. లైన్ మెన్ ఉద్యోగం వచ్చినప్పటికీ ఒకపక్క ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూనే మరోపక్క ఈ క్రీడలో ప్రాక్టీస్ చేస్తూ వస్తున్నారు. నాలుగు పదుల వయసు వచ్చినప్పటికీ బౌలింగ్, బ్యాటింగ్ లలో తనదైన ప్రతిభ కనబరుస్తారు.ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా తరపున రాష్ట్ర జట్టుకు ఎంపికై ఇప్పటివరకు అనేక బహుమతులను అందుకుని జిల్లాకు పేరు ప్రతిష్టలు తెచ్చిపెట్టారు. ఇప్పుడు ఏకంగా రాష్ట్ర జట్టుకు కెప్టెన్‌గా ఎంపికై జిల్లాకు మరింత గుర్తింపును తీసుకొచ్చారు. తనను కెప్టెన్‌గా ఎంపిక కావడంలో సహకరించిన వారందరికీ రామకృష్ణ ధన్యవాదాలు తెలిపారు.వారి నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా రాష్ట్ర స్థాయిలో జట్టును విజయాలవైపు పయనించేందుకు కృషి చేస్తానని రామకృష్ణ తెలిపారు.క్రికెట్ లో రామకృష్ణ మరిన్ని విజయాలు సాధించి ఐపిఎల్ లో కూడా ఆడాలని పలువురు ఆకాంక్షించారు.

# ఆలమూరు కో ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ గా వంటిపల్లి వీర వెంకట సతీష్ కుమార్(సతీష్).



**ఆలమూరు,జూలై 12(అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రం ఆలమూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం(పిఏసిఎస్)కు త్రీమేన్ కమిటీ ని ప్రభుత్వం నియమించినది.అందులో భాగంగా త్రిమేన్ కమిటీ చైర్మన్ గా తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత వంటిపల్లి వీర వెంకట సతీష్ కుమార్(సతీష్), త్రీమేన్ కమిటీ సభ్యులు గా రామానుజుల కళ్యాణ సూర్య ప్రకాష్, గుడాల నాగ వెంకట్రావు లను నియమిస్తు ఉత్తర్వులు వెలువడ్డాయి.వీరికి పలువురు అభినందనలు తెలిపారు.

# పట్టణంలో చెత్త ఎక్కడపడితే అక్కడ వెయ్యకూడదు









**వెల్దుర్తి జూలై 12 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలోని ప్రజలు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకూడదని జిల్లా పంచాయతీ అధికారి జి భాస్కర్ తెలిపారు. శనివారం వెల్దుర్తి పట్టణాన్ని సందర్శించిన ఆయన చెత్త సేకరణలో భాగంగా ప్రజలు తడి చెత్త పొడి చెత్త ను రిక్షాలో గాని, ట్రాక్టర్ చెత్తను తీసుకువెళ్లేందుకు వచ్చినపుడు మాత్రమే వెయ్యాలన్నారు. పట్టణంలోని నాలుగో వార్డులో ప్రజలతో మాట్లాడారు. వెల్దుర్తి పట్టణంలోని 10,3 మరియు 4 వార్డ్ లలో సందర్శించి గ్రామం లోని ప్రజలతో మాట్లాడారు, ప్రతి ఒక్కరు చెత్తను ఎక్కడపడితే అక్కడ వెయ్యకుండా రిక్షాలు మరియు ట్రాక్టర్ లో వెయ్యాలి అని సూచించారు, గ్రామంలోని పార్వతయ్య వంక దగ్గర ఉన్న సంపు ని సందర్శించి పరిశీలించి గ్రామంలో నీటి సమస్య రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిప్యూటీ ఎంపీడీవో మరియు పంచాయతీ కార్యదర్శి గారిని ఆదేశించారు, ఆ తర్వాత నక్కల తిప్ప దగ్గర ఉన్న చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించారు వర్మ కంపోస్ట్ తయారీ మరియు విక్రయాల గురించి అడిగారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో రవి కిషోర్ సార్ మరియు పంచాయతీ కార్యదర్శి కె లక్ష్మీనాథ్ మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదివాసీ జాతీయ సమావేశానికి
# హాజరౌతున్నాఆదివాసీపార్టీ నాయకులు

ఆదివాసి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు "మొట్టడం రాజబాబు "



**కొయ్యూరు అల్లూరి జిల్లా జూలై 12 (అఖండ భూమి న్యూస్):** రాజస్థాన్ రాష్ట్రంలోని డుంగర్ పూర్ వేదికగా జరుగుతున్న జాతీయ స్థాయి ఆదివాసీ సమావేశానికి హాజరౌతున్నామని భారత్ ఆదివాసీపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయస్థాయిలో ఆదివాసి జాతిని ఏకం చేయాలని జరుగుతున్న సమావేశానికి హాజరైయ్యేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి ఆదివాసీ ప్రతినిధులుగా హాజరౌతున్నామని,ఆదివాసీ ప్రజాసంఘాలు,ఉద్యోగ సంఘాలు,ఆదివాసీ రాజకీయ పార్టీల నాయకులతో జరిగే ఈ సమావేశం గతంలో మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భోపాల్, చత్తీష్ ఘర్ రాష్ట్రంలోని రాయిపూర్ లో జరిగాయని,జులై 13,14,15వ తారీఖులలో రాజస్థాన్ రాష్ట్రంలోని డుంగర్ పూర్ వేదికగా జరుగుతున్నా ఈ జాతీయ స్థాయి సమావేశానికి ఏలూరు జిల్లా భారత్ ఆదివాసీపార్టీ జిల్లా అధ్యక్షుడు తెల్లం రవి ప్రసాద్,రాష్ట్ర కార్యదర్శి సరియం కన్నపరాజు,రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు పాల్గొంటున్నామని ఆ ప్రకటనలో తెలిపారు. భవిష్యత్తులో వివిధ రాష్ట్రాల్లో జరుపుతారని,ఆంధ్ర ప్రదేశ్ లో త్వరలోనే జరపాలని నిర్ణయించినట్లు వారు తెలిపారు.

## పాడేరు హాస్పటలో శవంతో
# అంబులెన్స్ కోసం ఎదురుచూపులు

కరాటే చీఫ్ ఇన్ స్ట్రక్టర్ "బాకూరు పాండురాజు"





**కొయ్యూరు(పాడేరు) అల్లూరి జిల్లా జూలై 12 (అఖండ భూమి న్యూస్):** చనిపోయిన శవంతో గంటల తరబడి అంబులెన్స్ కోసం ఎదురుచూసిన సకాలంలో రాకపోవడంతో బంధువులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని కరాటే చీఫ్ ఇన్ స్ట్రక్టర్ బాకూరు పాండురాజు ఆవేదన వ్యక్తం చేశారు. అల్లూరి జిల్లా జిమాడుగుల మండలం ఎకరపల్లి గ్రామానికి చెందిన గిరిజనుడు గూడా జోగారావు శనివారం ఉదయం 11 గంటలకు సమయంలో హాస్పటల్లో అనారోగ్యంతో చనిపోయాడని ఒంటిగంట దాటిన అంబులెన్స్ రాకపోవడంతో హాస్పిటల్ ఎదుట శవంతో బంధువులు ఎదురుచూడాల్సిన పరిస్థితి వారికి ఏర్పడిందని అన్నారు. జిల్లా కేంద్రమైన పాడేరులో హాస్పటల్లో రెండు అంబులెన్సులు మాత్రమే ఉండడంతో గిరిజన ప్రజలు అత్యవసర సమయాల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు .ఇప్పటికి హాస్పిటల్లో ప్రక్కనే మరమ్మతులు గురై నెల రోజుల నుండి అక్కడే అంబులెన్స్ ఉందని సిబ్బంది తెలిపారని పాండురాజు అన్నారు. ఇప్పటికైనా గిరిజనులపై కాస్తయినా ప్రేమ చూపించి ప్రభుత్వము ఆరోగ్య శాఖ మంత్రి జిల్లాలో అంబులెన్స్ లు కొరత లేకుండా గిరిజనుల కష్టాల నుండి విముక్తి కలిగించాలని కోరారు ఈ కార్యక్రమంలో కరాటే క్లబ్ సభ్యులు కామేష్ పరమేశ్వరరావు కోటి సతీష్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న
# అన్న ప్రసాద వితరణ పథకానికి విరాళం



**శ్రీశైలం జూలై 12 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న అన్నప్రసాదవితరణ పథకానికి విరాళం రూ. 1,00,000/-లను మతి జి. వరలక్ష్మి గూడూరు, కడప జిల్లా వారు అందజేశారు. ఈ మొత్తాన్ని డిప్యూటీ కార్యనిర్వహణాధికారి ఆర్. రమణమ్మకు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.

## గురుకుల కళాశాలలో ఎంఈసి గ్రూప్ పునః
## ప్రారంభం ప్రిన్సిపల్ "లక్ష్మణ్ "



**కొయ్యూరు అల్లూరి జిల్లా జూలై 12 (అఖండ భూమి న్యూస్):** కాకరపాడు గిరిజన సంక్షేమ గురుకుల బాలుర కళాశాలలో ఈ విద్యా సంవత్సరం నుండి ఎంఈసి గ్రూప్ పునః ప్రారంభిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మణ్ తెలిపారు. గతంలో కళాశాలలో ఎం ఇ సి గ్రూపు అందుబాటులో ఉన్నప్పటికీ గత మూడేళ్లుగా ఆ గ్రూపును నిలిపివేయడం జరిగింది. తిరిగి 2025- 26 విద్యా సంవత్సరం నుండి ఎం ఇ సి గ్రూప్ పునః ప్రారంభిస్తూ అధికారులు చర్యలు చేపట్టడంతో ఈ విద్యా సంవత్సరం నుంచి గ్రూప్ అందుబాటులోకి వచ్చింది. ఈ గ్రూపులో ఒక సీటు ఎస్సీ ఒక సీటు బీసీ ఒక సీటు ఓసి స్పోర్ట్స్ కోటాలో ఒక సీటుతోపాటు ఏఇక్యు ఒక సీటు కేటాయించగా 35 సీట్లు ఎస్టీ విద్యార్థులకు కేటాయించడం జరిగిందన్నారు. 10వ తరగతి పాసైన ఈ గ్రూపులో చేరేందుకు ఆసక్తిగల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నేరుగా కళాశాలలో సంప్రదించాలని ప్రిన్సిపల్ లక్ష్మణ్ కోరారు.


## ఎమ్మెల్యే బండారుని మర్యాద పూర్వకంగా కలిసిన
## ఆలమూరు ఏఎంసీ చైర్మన్ వెంకటలక్ష్మి





**ఆలమూరు,జూలై 12(అఖండ భూమి న్యూస్):** నూతనంగా నియామకం జరిగిన ఆలమూరు మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తపల్లి వెంకటలక్ష్మి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావుని మర్యాదపూర్వకంగా కలిశారు.తన నియమకానికి సహకరించిన ఎమ్మెల్యే కి ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు.ఆయనకు పూల బొకే ఇచ్చి దుశ్శాలువతో సత్కరించారు.ఎమ్మెల్యే బండారు పట్ల ఆమెకున్న గౌరవాన్ని విధేయతను కనబరిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యానందరావు ఏఎంసీ చైర్మన్ మరియు కమిటీని అభినందించారు. బాధ్యతతో రైతులకు,ప్రజలకు సేవలు అందించాలని కోరారు. ఆలమూరు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి జనసేనకు కేటాయించి చైర్మన్ గా కొత్తపల్లి వెంకటలక్ష్మి,వైస్ చైర్మన్ గా టిడిపికి చెందిన కేత రాంబాబును ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సిఫార్సు మేరకు ప్రభుత్వం నియమించిన విషయం విధితమే.

## శ్రీశైలం నియోజకవర్గం రైతులకుఖరీఫ్ సీజన్ కు నీరు
## అందించేందుకు బుడ్డా రాజశేఖర్ రెడ్డి సమీక్ష సమావేశం





**(నంద్యాల) శ్రీశైలం,ఖండభూమి న్యూస్12-జూలై:** నంద్యాల జిల్లా కలెక్టరేట్ లోని సెంటినరీ హాల్లోజిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆధ్వర్యంలో జరిగిన జిల్లా నీటిపారుదల సలహా మండలి సమావేశంలో మంత్రులు ఎన్ ఎండి ఫరూక్ బిసి జనార్ధన్ రెడ్డి సహచర జిల్లా ఎమ్మెల్యేలతో కలిసి పాల్గొన్న శ్రీశైలం ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ఇరిగేషన్ ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితి గురించి సమీక్షించి, సాగునీటి జలాల వినియోగం, ఖరీఫ్ సీజన్లో రైతులకు సరిపడా సాగునీరు అందించేందుకు తీసుకోవలసిన చర్యలపై అధికారులతో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కలసి సమీక్షించడం జరిగింది

# రబ్బరు డ్యామ్ ఎక్స్పైర్ డేట్ దాటింది...!



అయినా ప్రాజెక్టు పూర్తి కాని దుస్థితి
50 ఏళ్లుగా పేదరికంలో మగ్గుతున్న పార్వతీపురం ప్రజలు
రైతు వ్యవసాయం పట్ల చిత్తశుద్ధి లేని పాలకులు

జంఝావతి సాధన సమితి కార్యాచరణ కన్వీనర్
మరిశర్ల మాలతి కృష్ణమూర్తి నాయుడు

**పార్వతీపురం మన్యం జిల్లా ప్రతినిధి జూలై 12 (అఖండ భూమి న్యూస్):** దత్తమహేశ్వరరావు పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ మండలంలోని జంఝావతి నదిపై ఏర్పాటుచేసిన రబ్బర్ డ్యాంకు ఎక్స్ పైర్ డేట్ దాటిందని ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, జంఝావతి సాధన సమితి కార్యాచరణ కన్వీనర్ మరిశర్ల మాలతి కృష్ణమూర్తి నాయుడు అన్నారు. శనివారం రోజు ఆయన విలేకరులతో మాట్లాడుతూ దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి తన మానస పుత్రిక జలయజ్ఞంలో భాగంగా పార్వతీపురం మన్యం జిల్లాలోని కొమరాడ మండలం రాజ్యలక్ష్మి పురం గ్రామం సమీపంలో గల జంఝావతి నదిపై ఆస్ట్రియా పరిజ్ఞానంతో ఆసియాలోనే తొలి రబ్బర్ డ్యామ్ ను రైతు సంక్షేమాన్ని కోరి ఏర్పాటు చేశారన్నారు. ఎందుకంటే ఒడిశా వివాదం పరిష్కరించి, పూర్తిస్థాయి ప్రాజెక్టు నిర్మాణం పూర్తయ్యేందుకు రెండు మూడేళ్లు పట్టే అవకాశం ఉందని, అంతవరకు రైతులు ఇబ్బంది పడకుండా ప్రాజెక్టు నుండి పూర్తిస్థాయి ఆయకట్టు 24, 640 ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంలో భాగంగా రబ్బరు డ్యాం ను ఏర్పాటు చేశారన్నారు. రబ్బర్ డ్యామ్ ద్వారా 12 వేల ఎకరాలకు, లిఫ్ట్ ద్వారా 12 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు పూర్తి ఏర్పాట్లు చేశారన్నారు. అప్పట్లో రబ్బరు డ్యాము ఏర్పాటు చేసిన ఆస్ట్రియా కంపెనీ ఇంజనీర్లు 15 సంవత్సరాలు మాత్రమే రబ్బర్ డ్యామ్ కు కాలపరిమితి విధించారు అన్నారు. రబ్బరు డ్యాం ఎక్స్పైర్ డేట్ దాటి దాదాపు నాలుగేళ్లు కావొస్తుంది అన్నారు. రాజశేఖర్ రెడ్డి తర్వాత వచ్చిన పాలకులు జంఝావతి పై సీత కన్ను వేశారన్నారు. దీని ఫలితంగా రబ్బర్ డాం లైఫ్ పూర్తయిన అదే వాడటం జరుగుతుందన్నారు. లిఫ్ట్ పనిచేసే పాపాన పోలేదన్నారు. గత 50 ఏళ్లుగా జంజావత్ ప్రాజెక్టు పూర్తిస్థాయి పనులకు నోచుకోకపోవడంతో పేదరికంలో మగ్గుతున్నారన్నారు. ఉపాధి కోసం ఈ ప్రాంత ప్రజలు వలస బాట పడుతున్నారన్నారు. ఉపాధి ఉద్యోగ అవకాశాలు లేని ప్రాంత ప్రజలు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. ఒక్క జంఝావతి ప్రాజెక్టు పూర్తి చేస్తే ఈ ప్రాంత ప్రజలు ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశం ఉందన్నారు. ఎక్స్పైర్ డేట్ దాటిన రబ్బరు డ్యాము పట్ల, జంఝావతి పూర్తిస్థాయి ప్రాజెక్టు పనుల పట్ల ఇప్పటి కూటమి ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు.

# కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి
# వారిని దర్శించుకున్న మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

**జూలై 12 (అఖండ భూమి న్యూస్):** స్వామి వారి దర్శనం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూకలియుగ దైవం వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉంది గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో జరిగిన సమీక్ష సమావేశంలో చర్చించిన పలు విషయాలు పై నేడు టీటీడీ చైర్మన్, టిటిడి కార్యనిర్వాహణాధికారి, దేవాదాయ శాఖ అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందిఈ సమీక్ష సమావేశంలో టీటీడీ చైర్మన్, టిటిడి ఉన్నతాధికారులతో పాటు దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వినయ్ చంద్, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ తో కలిసి పాల్గొనడం జరుగుతుంది టీటీడీ ఆలయ అభివృద్ధి పనులు భక్తులకు అందుతున్న సదుపాయాలు, భద్రత మరియు పరిపాలన అంశాలపై టీటీడీతో సమన్వయం పరుచుకొని , ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సలహాలు, సూచనలు మేరకు సమీక్షలో చర్చించడం జరుగుతుంది దేవాదాయ శాఖకు సంబంధించి అనేక విషయాల ప్రక్షాళన అనేది టీటీడీ నుంచి మొదలవ్వాలని గతంలోని చంద్రబాబు నాయుడు ప్రకటించడం జరిగింది. ఆ దిశగానే ప్రక్షాళన మొదలైంది? సామాన్య భక్తులకు పెద్దపీట వేయడమే మా శాఖ లక్ష్యం ప్రసాదల క్వాలిటీ విషయంలో దర్శనాలు త్వరగతిన అయ్యే విషయంలో, ఆలయాల పరిశుభ్రత విషయంలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ ఉన్నము. రాష్ట్రంలో దేవాదాయ శాఖ ద్వారా సిజిఎఫ్ నిధులు, ధూపదీప నైవేద్యాలు స్కీములు కు సంబంధించి నిధులను కేటాయించడం జరిగింది టీటీడీ, దేవాదాయ శాఖ సమన్వయం తో కలిసి ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఆధ్యాత్మిక శోభను



విరజల్లేందుకు కృషి చేస్తున్నాం

# కూటమి ప్రభుత్వం చేసిన మోసాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి



శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ



**శంఖవరం జూలై 12 (అఖండ భూమి న్యూస్):** కూటమి ప్రభుత్వం చేసిన మోసాలను గ్రామాల్లో ప్రజలకు వివరించాలని ఎన్నికల్లో ప్రజలకు అమలు కాని హామీలు బాండు రూపంలో ప్రజలకు హామీలు ఇచ్చి నేటికీ అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని ఉభయగోదావరి జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ అన్నారు. కిర్లంపూడి లో మాజీ మంత్రి పీఏసీ సభ్యులు ముద్రగడ పద్మనాభం నివాసంలో నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ సమావేశంలో బొత్స సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం పై ఉన్న వ్యతిరేకతతో నియోజకవర్గంలో వైసిపి కార్యకర్తలు వేలాదిమంది కదం తొక్కి నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆదరణ కోల్పోలేదని నియోజకవర్గంలో గిరిబాబు ఆధ్వర్యంలో నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఉన్న బలాన్ని బాబు షూరిటీ మోసం గ్యారంటీ అనే కార్యక్రమం ద్వారా వైసీపీ కార్యకర్తలు తమ బలాన్ని చూపించారు. గిరిబాబు మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రజలు చూపిస్తున్న అభిమానం మరవలేనిదని నా తండ్రి ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రజలు నన్ను పెంచి పోషించారని నియోజకవర్గంలో నా తండ్రి చేసిన అభివృద్ధి నా తండ్రికి కూడా తెలియకుండా అభివృద్ధి వైపే అడుగులు వేసేరే తప్ప అవినీతి వైపు ఎప్పుడు కన్నెత్తి చూడలేదని నియోజకవర్గ ప్రజలు ఈ కార్యక్రమంలో చూపించిన అభిమానం చూస్తే మీరు మా కుటుంబం పట్ల చూపిస్తున్న అభిమానానికి మా కుటుంబం అంతా నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడు రుణపడి ఉంటుందన్నారు. రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డికి వస్తున్న ఆదరణ చూసి అమలు కాని హామీలు ఇచ్చి కక్షపూరితంగా నిబంధనల పేరుతో పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం చేసే అరాచకాలను ప్రభుత్వ వైఫల్యాలను గ్రామాల్లో ప్రజలకు వివరించేలా నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకుని చంద్రబాబు చేసిన మోసాన్ని వివరిద్దామన్నారు. అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తే కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేయకుండా ప్రజలపై ఆంక్షలు పెట్టి మోసం చేసిందన్నారు. టిడిపి మేనిఫెస్టో చూసి ప్రజలు మోసపోయారని అప్పట ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మేనిఫెస్టోను అప్పటి మంత్రులు అధికారులు ఒక భగవద్గీత ఒక ఖురాన్ ఒక పవిత్ర గ్రంథంలా భావించి ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. దాడిశెట్టి రాజా మాట్లాడుతూ మాజీమంత్రి ముద్రగడ పద్మనాభం రాష్ట్రంలో ఒక బ్రాండ్ అని తన తనయుడు గిరిబాబు కూడా నియోజకవర్గంలో కష్టపడి పని చేస్తున్నాడని కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రతి గ్రామంలో ప్రజలకు వివరించేలా త్వరలో కార్యాచరణ చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ హోం మంత్రి తానేటి వనిత, మాజీ మంత్రులు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, తోట నరసింహం, మాజీ ఎంపీ వంగా గీత, యువజన రాష్ట్ర విభాగం అధ్యక్షులు జక్కంపూడి రాజా, గోపాలపురం మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు, పెద్దాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ దవులూరి దొరబాబు, మాజీ ఎమ్మెల్సీ అంగూరి లక్ష్మీ శివకుమారి, తదితరులు పాల్గొన్నారు.

# మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం హామీలను అమలు చేస్తున్నాం

**నెల్లూరు జూలై 12 (అఖండ భూమి న్యూస్):** నెల్లూరు నగరంలోని జెండా వీధిలో ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేసి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన ఘనమైన విషయాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, ప్రజా ప్రతినిధులు ప్రజల వద్దకు వెళ్లి భరోసా కల్పించడమే సుపరిపాలనలో తొలి అడుగు యొక్క లక్ష్యమని అన్నారు. మా పాలనలో ఇది తొలి అడుగు మాత్రమేనని ఇంకా చేయాల్సినవి ఉన్నాయని అన్నారు. పేదలకు అన్నం పెట్టే అన్న క్యాంటీన్లను జగన్మోహన్ రెడ్డి రద్దు చేశారని అన్నం పెట్టే లక్ష్యం లేని వారు రాజు ఎలా కాగలరని ప్రశ్నించారు అని కూటమి ప్రభుత్వం రాగానే అన్నా క్యాంటీన్లను ప్రారంభించామన్నారు. తెలుగుదేశం పార్టీ తల్లికి వందనం ఇవ్వలేదని విమర్శించారని ఇచ్చిన మాట ప్రకారం ఇంట్లో ఎంతమంది ఉంటే ఎంతమందికి తల్లికి వందనం ఇస్తున్నామని అన్నారు. విద్యను అందరికీ పంచి పెట్టాలని మన బిడ్డల భవిష్యత్తు రాష్ట్ర భవిష్యత్తు అని అందుకే ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందిని చదివిస్తున్నామని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లను పెంచి ఇచ్చామని జగన్మోహన్రెడ్డిలా విడతల వారీగా ఇవ్వలేదని అన్నారు. దీపం పథకం కింద ఇప్పటికే ఒక సిలిండర్ అందజేశామని రానున్న రోజుల్లో మిగిలిన రెండు సిలిండర్లను ఫలానా రోజు అకౌంట్ లో డబ్బులు వేస్తున్నామని చెప్పి వేస్తామని అన్నారు. మెగా డీఎస్సీ అమలు కాకుండా ఎన్నో కేసులు వేశారని, మెగాడిఎస్సి కి లీగల్ క్లియరెన్స్ తీసుకొని వచ్చామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ఆగస్టు 15 నుంచి అమలు కాబోతుందని అన్నారు. కేవలం సంక్షేమాలతో రాష్ట్ర భవిష్యత్తు బాగు పడిపోదని, ఇవి కేవలం మౌలిక సదుపాయాల కోసమేనని అన్నారు. రాష్ట్ర భవిష్యత్తు బాగుపడాలంటే అభివృద్ధి జరగాలని పరిశ్రమలు రావాలని వీటి కోసం చంద్రబాబు నాయుడు ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం యొక్క నిర్వాకం వల్ల ఫ్రాంక్లిన్ టెంపుల్ రన్ అదా నీ డేటా సెంటర్ లు అమర్ రాజా బ్యాటరీస్ వంటి ఎన్నో పరిశ్రమలు వెనక్కి వెళ్లిపోయాయని అన్నారు. పరిశ్రమలకు గత ప్రభుత్వం పై నమ్మకం లేని పరిస్థితులని తిరిగి కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక పరిశ్రమలు



ముందుకు వస్తున్నాయని రానున్న రోజుల్లో మన బిడ్డల భవిష్యత్తు బంగారు బాటకానుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రపంచ చిత్రపటంలో బెస్ట్ రాష్ట్రంగా నిలుపుతామని అన్నారు. కార్యక్రమంలో జాఫర్ షరీఫ్, మైనుద్దీన్, నన్నేసాహెబ్, ఇంతియాజ్, రబ్బాని, జాఫర్, నౌషాద్, ఖలీల్, కాలేశా, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు బైకులు



**శ్రీశైలం జూలై 12 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం మహా పుణ్యక్షేత్రంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు మరియు శ్రీశైలం దేవాలయం పరిసరాలలో పోలీస్ సిబ్బంది రాత్రి,పగలు గస్తీ తిరిగేందుకు నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ రెండు కొత్త బైకులు శ్రీశైలం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు అందజేసిన నంద్యాల జిల్లా ఎస్పీ,,,

## దుకాణాలలో పోలీసులు తనిఖీ



**సీతారాంపురం జూలై 12 (అఖండ భూమి న్యూస్):** సీతారామపురం మండలంలోని పలు దుకాణాలలో పోలీసులు తనిఖీలు,,, మండలంలోని పలు ప్రభుత్వ బడులు, కాలేజీలు సమీపంలో ఉండే దుకాణాలలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు, ప్రభుత్వ బడులు, కాలేజీలు దూరంలో ఉన్న ఎటువంటి నిషేధిత వస్తువులు అమ్మకాలు జరగకూడదని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించారు, ఈ నిబంధనల అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు, ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకట సుబ్బయ్య, కానిస్టేబుల్ ప్రవీణ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీశైల దేవస్థానంలో సాంస్కృతిక కార్యక్రమాలు




**శ్రీశైలం జూలై 12 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్య కళారాధన కార్యక్రమంలో భాగంగా సంధ్యాత్రివేణి మరియు వారి బృందం, ఎన్.టి.ఆర్. జిల్లా, వారిచే రాత్రిక చేరి కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ రాత్రిక కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో శక్తి సహిత గణపతి, ముదాకరాత్త మోదకం, కైలాసగిరిలోన, శంకరం శివ శంకరం, నమఃశివాయా వటేశ్వరాయ, శంభో.. శివశంభో, పాహి పాహి గజ తదితర గీతాలను రేణుశ్రీ, జ్ఞాన, లాస్యప్రియ, నందిది. గోపి, సంధ్యాత్రివేణి తదితరులు ఆలాపించనున్నారు. ఈ కార్యక్రమానికి మృదంగ సహకారాన్ని జగన్మోహిని అందించనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతి రోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం. భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ ధర్మపథం కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

అఖండ భూమి



# ఒక మహిళ ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదు/



**బుచ్చిరెడ్డిపాలెం. జూలై 12 (అఖండ భూమి న్యూస్):** వేమిరెడ్డిదంపతులపై కోవూరు మాజీ శాసనసభ్యులు మాట్లాడడం అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని జొన్నవాడ తెలుగుదేశం పార్టీ నాయకులు పురిని హరినాథ్ రెడ్డి, సర్పంచ్ కందికోట పెంచలయ్య అన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ కోవూరు ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి నీ రాజకీయంగా ఎదుర్కోలేక అనిచిత వ్యాఖ్యలతో మహిళలు హింసపరిచే విధంగా మాట్లాడడం హాస్యాస్పదమని అన్నారు. మా ఎమ్మెల్యే కష్టపడి పనిచేసిన, జెండాలు మోసిన కార్యకర్తలకే తొలి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. జొన్నవాడలో వైసీపీ ప్రభుత్వంలో భారీగా అవినీతి జరిగిందని దానిలో కోవూరు మాజీ శాసనసభ్యులు ప్రసన్న కుమార్ రెడ్డి పర్సంటేజ్లు తీసుకొని వాళ్లకు ఇష్టం వచ్చిన దగ్గర గ్రావెల్ ఎత్తుకొని భారీగా దోచుకున్నారని తెలిపారు. కోవూరు ఎమ్మెల్యేని వ్యక్తిగతంగా విమర్శ చేస్తాయి నీకు లేదన్నారు. వేమిరెడ్డి దంపతులను రాజకీయంగా ఎదురుకోలేక ఇలాంటి మాటలు మాట్లాడుతున్నారన్నారు.ఎన్నికల సమయంలో ప్రజలు ఓట్లు వేసి బుద్ధి చెప్పిన నీకు ఇంకా బుద్ధి రాలేదన్నారు. వేమిరెడ్డి దంపతులను ఇలా మాట్లాడడం సరికాదని ప్రశాంత్ రెడ్డి కూడా మీ ఇంటి ఆడపడుచున్నాన. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దాన కర్ణుడని ఏదో కుటుంబాలు వెళ్లిన దానధర్మం చేసే కుటుంబమన్నారు. ప్రతి గ్రామంలో తాగునీరుకు ఇబ్బందులేకుండా చేయూతనిచ్చి ప్రజల దాహాన్ని తీరుస్తున్నారని తెలిపారు. జొన్నవాడ కామాక్షితాయి దయతో మళ్లీ మొదటికే వచ్చిందని వైసీపీ ప్రభుత్వంలో ఎందరి మీద కేసులు పెట్టి జైలు పంపింది వైసీపీ ప్రభుత్వం కాదా అని అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు పురిని హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ వేమిరెడ్డి దంపతులు ఎప్పుడు జరిగిన పాలన ఇప్పుడు అందిస్తున్నారని ప్రశాంత్ రెడ్డి సంక్షేమ పథకాలు అభివృద్ధి పేద ప్రజలకు అందిస్తున్నారని తెలిపారు. చరిత్రలు చెప్పడమే తప్ప దానిని ఆచరించలేదని అన్ని చరిత్రలో చెప్పేటప్పుడు ఒక వ్యక్తిని విమర్శించడం సరికాదన్నారు హరినాథ్ రెడ్డి అన్నారు. మహిళలను విమర్శించడం ప్రతి ఇంట్లో మహిళలు ఉన్నారని ఆ మహిళలను మీ ప్రభుత్వం చిన్న చూపు చూసిందని, జొన్నవాడ గ్రామంలో భారీగా అవినీతి జరిగిందన హరినాథ్ రెడ్డి తెలిపారు. ప్రశాంతి రెడ్డి లక్ష్యం నియోజకవర్గంలో ఎక్కడ అవినీతి లేకుండా పరిపాలన సాగిస్తానని ఎన్నికల సమయంలో చెప్పడం జరిగిందన్నారు. అదేవిధంగా పరిపాలన సాగిస్తుందని ఈరోజు వైసిపి నాయకులు హాయిగా నిద్రపోతున్నారంటే ఆమె చలవే అన్నారు.ఇసుక రిచ్ 416 ఎకరాలు ఉందని ఒకే వ్యక్తికి లీజుకి ఇచ్చినారని అవి ఆధారాలతో సహా చూపిస్తానన్నారు. జొన్నవాడ 97 సర్వే నెంబర్లు ఎన్ని కోట్లకు అవినీతి గ్రావెల్ జరిగిందో అప్పటి అధికారులకు, నాయకులకు తెలుసునని ఆ గ్రావెల్ లో పర్సంటేజీలు తీసుకుంది నువ్వే కదా అన్నారు. వైయస్సార్ కాలనీ పేరుతో ఎనర్జీ ఎస్ లో లెవెలింగ్ పేరుతో 22 లక్షల రూపాయలు దోసుకున్నారని తెలిపారు. కాలనీలలో బినామి పేర్లతో దోచుకున్నారన్నారు. జొన్నవాడ కామాక్షితాయి ఆలయ భూముల్లో ప్రసన్నకుమార్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు భూములు అన్యాక్రాంతమే అన్నారు. జొన్నవాడ ఆలయ భూములు 2000 ఎకరాలు ఉండాల్సి ఉండగా ఇప్పుడు పదమూడు వందల యాభై ఎకరాలు పరిమితమైందన్నారు. ఆధారాలతో సహా చూపిస్తానని కోవూరు మాజీ శాసనసభ్యులు ప్రసన్న కుమార్ రెడ్డికి సవాల్ విసిరారు. అవినీతి జరిగిందంటే వైఎస్ఆర్సిపి జరిగిందని దానికి సాక్ష్యం మీ కార్యకర్తల నాయకులేనన్నారు. ప్రసన్నకుమార్ రెడ్డి చిట్టా అంతా నా దగ్గర ఉంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ముంగర సుధాకర్, బాలకోటయ్య, కొత్తపట్నం ప్రసాద్, పూల శ్రీనివాసులు, అంకయ్య, భద్రయ్య, కొత్తపట్నం వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బీద కృషితో ఉపాధి హామీ నిధులు విడుదల.పి. సుబ్బరాయుడు



**దుత్తలూరు జూలై 12 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఉపాధి హామీ నిధులు తెచ్చేందుకు కృషి చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి శాసనమండలి సభ్యులు బీద రవిచంద్ర కుషితో ఈ నిధులు విడుదల కావడం జరిగిందని దుత్తలూరు మాజీ జడ్పిటిసి సభ్యులు పాముల సుబ్బరాయుడు ఈ సందర్భంగా ఆయన అన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ 231 కోట్ల ఉపాధి హామీ పథకం పెండింగ్ బిల్లుల విడుదలకు మార్గం సుగమం, రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి తో ఇదివరకే 100 కోట్లు విడుదల.కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులపై హర్షం ఎమ్మెల్సీ, ఉపాధి హామీ పెండింగ్ నిధుల సాధన కమిటీ సమన్వయకర్త బీద రవిచంద్ర ఉపాధి నిధుల సాధనలో సహకరించిన సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కి బీద ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నరేగా కమిటీ సభ్యులు గురుమూర్తి,సుభాషిణి, కే.శే. పేరయ్య కృషిని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. 2014-19 మధ్యకాలంకి సంబంధించి ఉపాధి హామీ పథకం పెండింగ్ బకాయిల విడుదలకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం శుభ పరిణామం. టిడిపి ప్రభుత్వ హయాంలో(2014-19) చేపట్టిన ఉపాధి హామీ పథకం పనుల బిల్లులు మంజూరు కాకుండా తదనంతరం వచ్చిన వైసీపీ ప్రభుత్వం కక్షపూరితంగా నిలిపివేసింది. ఎటువంటి కోర్టు కేసులు, విజిలెన్స్ ఎంక్వయిరీలు లేకుండా 331 కోట్ల రూపాయల పెండింగ్ నిధులు విడుదల చేయాలని కూటమి ప్రభుత్వం గత మంత్రిమండలి లో ఆమోదం తెలిపింది. 231 కోట్ల రూపాయలు విడుదలకు అవకాశం లేకుండా గత ప్రభుత్వం కుట్ర పన్ని అడ్డుకోవడంతో కూటమి ప్రభుత్వం తొలి దశలో 100 కోట్లు మాత్రమే విడుదల చేసింది. నాడు హైకోర్టును ఆశ్రయించి, బిల్లుల మంజూరు కు అనుకూల తీర్పు తెచ్చుకున్నా, నాటి వైసిపి ప్రభుత్వం కేంద్రానికి తప్పుడు నివేదికలు పంపి అడ్డుకుంది. నాటి వైసీపీ ప్రభుత్వ వికృత చర్యల వల్ల ఉపాధి హామీ పనులు చేపట్టిన వేలాదిమంది అప్పుల ఊబిలో కూలిపోయారు, మరికొందరు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. అనంతరం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఉపాధి హామీ పథకం బకాయిలపై దృష్టి సారించి నిధుల విడుదలకు ప్రయత్నం చేయగా అప్పటికే క్లోజ్ లో ఉన్న 4,22,633 పనులలో 3,52,788 పనుల బిల్లుల విడుదలకు కేంద్రం సమ్మతించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బిల్లుల మంజూరు కొరకు కేంద్రంతో సంప్రదింపులు జరుపుతూ ఇప్పటికి అనుమతులు పొందగలిగాం. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తుల మేరకు కొన్ని రోజుల క్రితం ఆన్ గోయింగ్ లో ఉన్న పనులకు 100 కోట్ల పెండింగ్ ఉపాధి నిధులను విడుదల చేసింది. క్లోజ్ లో ఉన్న పనులకు మరి కొన్ని రోజుల్లోమరో 231 కోట్ల నిధులు విడుదల కానున్నాయి. కేంద్ర ప్రభుత్వ నిధులకు మ్యాచింగ్ గ్రాంటు గా ఇవ్వాల్సిన 221 కోట్ల నిధులను త్వరలో విడుదల చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో సాధించిన ఈ నిధుల మంజూరు విజయంతో కక్ష సాధింపు చర్యలు ఎల్లకాలం సాగవని మరోసారి రుజువైందని పాముల సుబ్బారాయుడు తెలిపారు

# విలువలు,సంస్కృతి ఆపస్ రెండు కళ్ళు

**బుచ్చిరెడ్డిపాలెం జూలై 12 (అఖండ భూమి న్యూస్):** భారతీయ విలువలు, సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించడంలోనూ, సనాతన ధర్మాన్ని పెంపొందించడంలోనూ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) ఎప్పుడూ ముందుంటుందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవీ సత్యనారాయణ అన్నారు. బుచ్చిరెడ్డిపాలెంలోని స్థానిక రాచూరు సోమయ్య కళ్యాణమండపంలో శనివారం జిల్లా అభ్యాస వర్గ సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ ధార్మిక, సాంస్కృతిక చరిత్రను నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని పేర్కొన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు పిల్లలకు స్వతంత్ర పోరాటం, త్యాగము, ధర్మము, క్రమశిక్షణ గురించి తెలియజేయాలన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలోనూ, ఉపాధ్యాయుల అభిప్రాయాలను ప్రభుత్వానికి తెలియజేయడంలోనూ ఆపస్ నిరంతరం కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమానికి 500 పైగా ఉపాధ్యాయులు హాజరయ్యి తమ అభిప్రాయాలను, సమస్యలను రాష్ట్ర నాయకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంఘటనా కార్యదర్శి శ్రావణ్ కుమార్,సహ అధ్యక్షులు చక్రపాణి, అదనపు కార్యదర్శి బలరామకృష్ణ, కార్యదర్శి టి.అన్నపూర్ణమ్మ, ఆర్ఎస్ఎస్ కుటుంబ ప్రభోధన్ ప్రముఖ్ శేషు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే. రాజగోపాల్,పి.అనిల్ కుమార్, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

# మా ఎమ్మెల్యే అని ఇంకోసారి ఏమైనా అంటే కచ్చితంగా జైలుకే

**కొడవలూరు జూలై 12 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని కొడవలూరు లో తెలుగుదేశం నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లాలో సంక్షేమ కార్యక్రమాలు విపిఆర్ ప్రవేశపెడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరేలా విపిఆర్ దంపతులు జిల్లా ప్రజలకు కృషి చేస్తున్నారని యల్లాయపాలెం టిడిపి ఎంపీటీసీ గరికపాటి రాజేంద్రకుమార్ పేర్కొన్నారు. కొడవలూరు షాదీ మందిరంలో విలేకరుల సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ విపిఆర్ దంపతులను విమర్శించే అర్హత మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డికి లేదని వ్యాఖ్యానించారు. స్థానిక ఎమ్మెల్యే గొడవలకు దూరంగా ఉండాలని ఎన్నికల ముందే చెప్పిన విధానాన్ని కోవూరు నియోజకవర్గ నాయకులు పాటిస్తున్నామని వెల్లడించారు. స్థానిక రాజుపాలెం సంబంధించిన నాయకుడు మాటలు మార్చుకోవాలి, ఇలాంటి వాక్యాలు మరల చేసినట్లయితే తీవ్ర పరిణామాలకు గురవుతరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాధవరెడ్డి, బద్దిపూడి సూర్య, కోవూరు వెంకీ, పండి శ్రీనివాసులు, నక్క రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# చంద్రన్న పాలనలో ప్రతి ఒక్కరికి న్యాయం/ జరిగితీరుతుంది

వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి

**బుచ్చిరెడ్డిపాలెం జూలై 12 (అఖండ భూమి న్యూస్):** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రంలో అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి అన్నారు. మండలంలోని జొన్నవాడ గ్రామంలో వెలసిన శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి అమ్మవార్లను కోవూరు శాసనసభ్యులు ప్రశాంత్ రెడ్డి దర్శించుకున్నారు. ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు ఆలయ అధికారి శ్రీనివాసరెడ్డి, ఇబ్బంది తెలుగుదేశం పార్టీ నాయకులు స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదములు అందజేశారు. ఈ సంవత్సరకాలంలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా ముందుకు సాగిస్తున్నారని తెలిపారు. సూపర్ పాలనలో తొలి అడుగు ఇంటింటి తెలుగుదేశం పార్టీ ప్రచారంలో భాగంగా శనివారం బుచ్చిరెడ్డిపాలెం మండలంలోని జొన్నవాడ గ్రామంలో ఆమె ఇంటింట ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను, ప్రజలకు వివరించారు. అనంతరం ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. గత ప్రభుత్వంలో నిర్మించుకొని ఉన్న ఇళ్లను కొత్తిమీర ఆగిపోయాయని గిరిజనులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని రాగా అవి పరిశీలించి చర్యలు తీసుకుంటానని తొందరగా సమస్యను తీరుస్తానని తెలిపారు. గ్రామంలో కామాక్షితాయి ఆశీస్సులతో ఇప్పటికే 40 లక్షల రూపాయలతో డ్రైనేజీలు సిమెంట్ రోడ్లు చేపట్టామన్నారు. కామాక్షి ఆలయ అభివృద్ధికి అని సహాయసహారాలు అందిస్తానని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రోజు నుంచి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ల్యాండ్ యాక్టర్ రద్దు, పింఛన్ల పెంపు, ఉచిత ఇసుక విధానం, వంటి ఎన్నికల హామీలను అమలు చేశామన్నారు. కార్యకర్తలకు ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బెజవాడ వంశీకృష్ణారెడ్డి, బత్తల హరికృష్ణ, జొన్నవాడ సర్పంచ్ పెంచలయ్య, గ్రామ అధ్యక్షులు గొల్లలపల్లి ఉమామహేశ్వరరావు, పులిని హరినాథ్ రెడ్డి, గద్ది నరసింహారావు, ముంగర సుధాకర్, వెంకటరత్నం, కొత్తపట్నంప్రసాద్, శ్రీశైలం శ్రీధర్ శర్మ, సుబ్బారావు, భద్రయ్య, మద్దిశెట్టి సీనయ్య, ఉప్పల మహేంద్ర, గోపి, సురేంద్ర, మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ప్రత్యేక చొరవ తీసుకోవడం వల్లే మాకు న్యాయం జరిగింది... మున్సిపల్ ఉద్యోగులు

ప్రత్తిపాటి పుల్లారావుకు కృతజ్ఞతలు తెలిపిన మున్సిపల్ ఉద్యోగులు..





**చిలకలూరిపేట జూలై 12 (అఖండ భూమి న్యూస్):** మున్సిపాలిటీలో గతంలో జరిగిన అవుట్‌సోర్సింగ్ కుంభకోణం కేసులో సస్పెండ్ అయిన కొందరు మున్సిపల్ అధికారులు తిరిగి విధుల్లో చేరారు. పురపాలక శాఖ ఉన్నతాధికారులు వారి సస్పెన్షన్‌ను ఎత్తివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ విషయంలో తమకు పూర్తి సహాయ సహకారాలు అందించిన స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుకు మున్సిపల్ ఉద్యోగులు శాలువ కప్పి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా, ఉద్యోగుల సమస్యను ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు దృష్టికి తీసుకెళ్లి, దాని పరిష్కారానికి కృషి చేసిన 10వ వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలికి కూడా ఉద్యోగులు మరియు ఎమ్మెల్యే ప్రత్తిపాటి శాలువాత సత్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఉద్యోగులు మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ప్రత్యేక చొరవ తీసుకోవడం వల్లే మాకు న్యాయం జరిగిందని తెలిపారు, తిరిగి విధుల్లో చేరడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ షేక్ బేరింగ్ మౌలాలి. మున్సిపల్ ఉద్యోగులు షేక్ అబ్దుల్ ఖాదర్. జమీర్. రమేష్ తదితరులు ఉన్నారు

# ప్రతి పేదవాడికి సీఎం సహాయనిధి భరోసా

ఎస్ కోట ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి.



**వేపాడ జూలై 12 (అఖండ భూమి న్యూస్):** పేద ప్రజలకు మరింత చేరువుగా నాణ్యమైన వైద్యాన్ని అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి పేర్కొన్నారు. శనివారం లక్కవరపుకోటలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 15 మంది లబ్ధిదారులకు రూ.11లక్షల 9వేల 363లు. సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి మాట్లాడుతూ "వైద్య ఖర్చులు భారమైన ప్రతి పేదవాడికి సీఎం సహాయ నిధి ఎంతగానో భరోసా ఇస్తుందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహృదయంతో పేద ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి, రాష్ట్ర వ్యాప్తంగా ఆరోగ్యశ్రీ వర్తించని అనేకమంది పేదలకు సీఎం సహాయ నిధి ద్వారా సహాయాన్ని అందిస్తున్నారని తెలిపారు.కూటమి ప్రభుత్వం తరపున పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కోళ్ళ బాలాజీ అప్పల రాంప్రసాద్, ఎస్ కోట మండల పార్టీ అధ్యక్షులు జీఎస్ నాయుడు,గొరపల్లి రాము,ఏఎంసీ చైర్మన్ చొక్కాకుల మల్లు నాయుడు, మాజీ జెడ్పీటీసీ లు కరెడ్ల ఈశ్వరరావు,కోళ్ల శ్రీను కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.ం

# పాము కాటుకు గురై మృతి చెందిన మహిళ



**సీతారామపురం,, జూలై 12 (అఖండ భూమి న్యూస్):** సీతారాంపురం మండలంలోని సింగారెడ్డి పల్లె గ్రామానికి చెందిన అంకి పుష్ప అనే మహిళ వేప చెట్టు కింద కాయలు ఏరుతుండగా పాము కరవడం జరిగినది, చుట్టుపక్కల వారు హుటాహుటిన 108 వాహనంలో ప్రభుత్వ వైద్యశాలకు తీసుకుని రాగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్ నిర్ధారించారు, మృతి చెందిన మహిళ భర్త ఇటీవల నెల క్రితం అనారోగ్యంతో చనిపోయాడని గ్రామస్తులు తెలిపారు,


# వడ్డీ ఏసుబాబు కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన తలపంటి బుజ్జి




**శంఖవరం, జూలై 12 (అఖండ భూమి న్యూస్):** నెల్లిపూడి గ్రామానికి చెందిన వడ్డీ ఏసుబాబు తల్లి ఇటీవల మృతి చెందగా, విషయం తెలుసుకున్న శంఖవరం మండలం జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు తలపంటి బుజ్జి శనివారం బాధితకుటుంబాన్ని పరామర్శించి, వారికి నిత్యవసర సరుకులు,బియ్యం,తన వంతు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా బుజ్జి మాట్లాడుతూ తన స్వగ్రామం నెల్లిపూడి లో నిరుపేదలకు ఎవరికి కష్టం వచ్చినా అండగా నిలబడతానని,తన వంతు ఆర్థిక సాయం అందించిఆదుకుంటానని భరోసా ఇచ్చారు. జనసేన నేత తలపంటి బుజ్జి గత కొన్ని నెలలుగా గ్రామంలో సేవా కార్యక్రమాలు అందిస్తూ, ప్రజల కష్ట,సుఖాల్లో పాలు పంచుకుంటూ వస్తున్నారు.ఈ కార్యక్రమంలో జనసైనికులు సిల్లి పంపరాజు, శివకోటి ప్రసాద్,నొక్కి బాబు,తలపంటి వీరబాబు, పీర్ల నాని, మద్దిల బాబ్జి,బొడ్డు రాజా, జానుబాబు,తాతబ్బాయి,తదితరులు పాల్గొన్నారు.


# ప్రత్తిపాటి ఫౌండేషన్ ద్వారా పేదలకు ఉచితంగా కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడం మన ఎమ్మెల్యే ప్రత్తిపాటి కే సాధ్యం...మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని





**చిలకలూరిపేట జూలై 12 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలోని ప్రత్తిపాటి గార్డెన్‌లో ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 36వ మెడికల్ క్యాంప్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని పాల్గొన్నారు.ఈ సందర్భంగా షేక్ రఫాని మాట్లాడుతూ, ప్రత్తిపాటి ఫౌండేషన్ పేద ప్రజల కోసం వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి, వారికి కంటి చూపును ప్రసాదించడమే కాకుండా కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను సైతం అందిస్తుందని కొనియాడారు. ఈ గొప్ప కార్యక్రమానికి కృషి చేస్తున్న మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ వైద్య శిబిరం ద్వారా అనేక మంది పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని చైర్మన్ రఫాని పేర్కొన్నారు.

# కామారెడ్డి జిల్లా జాతీయ మానవ హక్కుల సంఘం జిల్లా జనరల్ సెక్రెటరీగా రుస్తుం విఠల్ రావు నియామకం




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 12 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ భూంపల్లి గ్రామానికి చెందిన రుస్తుం విట్టల్ రావు దిల్సుగ్ నగర్లో జూలై 11 శుక్రవారం నాడు లినేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల కమిటీ సమావేశంలో సంస్థ స్థాపకులు జాతీయ అధ్యక్షులు మంగళంపల్లి హుస్సేన్ మాట్లాడుతూ మానవ హక్కుల ఉల్లంఘనలు, విధివిధానాలు, సామాజిక సేవ హక్కుల పరిరక్షణ గురించి అవగాహన కల్పిస్తూ ఎంపికైన కమిటీ మెంబర్లకు వారి సేవ పట్ల హర్షం వ్యక్తం చేశారు. కమిటీ సభ్యులకు సమాజసేవలో హక్కుల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పలు సూచనలు చేశారు. సమాజంలో మానవ హక్కుల ఉల్లంఘన లో సంస్థ ఎల్లవేళలా ప్రతి సామాన్యుడికి అందుబాటులో ఉండి తమ వంతు బాధ్యత నిర్వర్తిస్తామని హామీ ఇచ్చారు. రుస్తుం. విఠల్ రావు ని కామారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీగా సంస్థ అధ్యక్షులు నియమిస్తూ నియామక పత్రాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రుస్తుం.విఠల్ రావు మాట్లాడుతూ సమాజ సేవలో ప్రతి ఒక్కరికి తన వంతు బాధ్యత నిర్వహిస్తానని సంస్థ పట్ల అంకితభావంతో తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో గిరిజ రాణి ,ఉప్పల్ మహిళా ప్రొటెక్షన్ సెల్ మెంబర్ నాగపూరి. అశ్విని , వినోద్, ఆనంద్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో ముగిసిన టీటీడీ,దేవాదాయశాఖ సంయుక్త సమావేశం

సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను వెల్లడించిన మంత్రి ఆనం :





**నెల్లూరు జూలై 12 (అఖండ భూమి న్యూస్):** చైర్మన్,ఈవో,అదనపు ఈవో,దేవాదాయ శాఖ అధికారులతో కలిసి సమీక్ష చేశాం గతంలో సీఎం చంద్రబాబు దగ్గర జరిగిన సమావేశంలో ఆలయాలకు సంబంధించిన కొన్ని సమస్యలు ముందుకు వచ్చాయివాటిని చర్చించుకొని రండి అని సీఎం చంద్రబాబు ఆదేశించారు దేవాదాయ చట్టం ప్రకారం 9 శాతం కామన్ గుడ్ ఫండ్ టీటీడీ నుంచి తీసుకోవాల్సిన నిబంధనలు ఉన్నాయి గతంలో 5 శాతం ఉన్న దానిని 9 శాతంకు పెంచాం రాష్ట్రంలో ఉన్న అర్చక నిరుద్యోగులుగా ఉన్న అర్చక స్వాములకు భృతి ఇవ్వాలనీ మేనిఫెస్టో ఉంది ఆ మేరకు రాష్ట్రంలో 590 వేద పండితులు రాష్ట్రంలో నిరుద్యోగులుగా ఉన్నారు వారికి 3 వేల రూపాయలు ఇవ్వాలని నిర్ణయించాం శ్రీవాణి ట్రస్టు ద్వారా రాష్ట్రంలోని పునర్ నిర్మాణంలో ఉన్న ఆలయాలకు 147 కోట్లు విడుదల కాగా నిలిచిపోయాయి శ్రీవాణి ట్రస్టు ద్వారా మరో 11 కోట్లు నిధులు మిగతా ఆలయాలకు రావాల్సి ఉంది వీటి గురించి చర్చించి నిర్ణయం తీసుకుంటామని బోర్డు,అధికారులు చెప్పారు విజయవాడ దుర్గ గుడికి వెళ్లేందుకు మరో రోడ్డు మార్గం వేసేందుకు టీటీడీ సహకారం కావాలి టీటీడీలో అన్యమతస్థులు ఉండేది వాస్తవం కేంద్రమంత్రి బండి సంజయ్ టీటీడీలో పనిచేస్తున్న వేయి మంది అన్యమతస్థులు ఉన్నారన్న దానిపై విచారణ కొనసాగుతుంది టీటీడీ కాలేజీ,పాఠశాలల్లో ఉన్న 192 పోస్టులను ఒప్పంద లెక్చరర్ లతో భర్తీ చేసేందుకు చర్చించాం

# హైవే క్యాంప్ కార్యాలయంలో అగ్నిప్రమాదం



**సీతారాంపురం జూలై 12 (అఖండ భూమి న్యూస్):** సీతారామపురం మండల పరిధిలో జరుగుతున్న ఆరు లైన్ల హైవే క్యాంపు కార్యాలయంలో భోజనం వసతి గల రూమ్ యందు కార్మికుల కొరకు వంట వండు సమయంలో ప్రమాదం చోటుచేసుకుంది, హైవే కార్మికులకు మధ్యాహ్నం కి భోజనం తయారు చేస్తుండగా గ్యాస్ పొయ్యి మీద ఉన్న వంట పాత్ర అకస్మాత్తుగా కిందకు జారి వంట మాస్టర్ మీద పడటం జరిగింది, అతనికి కాళ్లు, చేతులు, ఇతర శరీర భాగాలు తీవ్రంగా కాలి చివరగాయలయ్యాయి, క్యాంపు దగ్గర ఉన్న తోటి కార్మికులు అతనిని హుటాహుటిన నెల్లూరు వైద్యశాలకు తరలించారు, మధ్యాహ్న సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది, ప్రమాదం జరిగిన సమయంలో పనులు చేయించే కాంట్రాక్టర్ లేకపోవడం గమనార్హం, ఇటువంటి హైవే పనులు జరిగే క్యాంపు కార్యాలయాలలో అగ్నిమాపక సూచనలు పాటిస్తే ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు వహించటం మంచిది, పలురు అభిప్రాయపడుతున్నారు

# ఆటో లారీ ఢీ ఒకరికి గాయాలు.



**జి.మాడుగుల, జూలై 12 (అఖండ భూమి న్యూస్):** చింతాపల్లి నుండి జి. మాడుగుల వైపు వస్తున్న ఆటోను ట్రాలీ లారీ రచ్చపల్లి మలుపు వద్ద శనివారం మధ్యాహ్నం ఢీ కొట్టిన ఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురి లో ఒకరికి గాయాలయ్యింది. ఆటోలో ఉన్న వారు జి.మాడుగుల మండలం, బూరుగువీధి గ్రామానికి చెందిన వారుగా తెలుస్తుంది. గాయపడ్డ వ్యక్తిని స్థానికులు 108 వాహనానికి సమాచారం ఇవ్వడంతో గాయపడ్డ మహిళను పాడేరు ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన పై పోలీసులకు శనివారం సాయంత్రం వరకు ఎలాంటి పిర్యాదు అందలేదని తెలిసింది.

# కొండాపూర్ మండలం అంబేద్కర్ యోజన సంఘం, ప్రజా సంఘాల నాయకులతో పత్రిక సమావేశం



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధిజూలై 12 (అఖండ భూమి న్యూస్):** ఈ రోజు కొండాపూర్ మండలం అంబేద్కర్ యోజన సంఘం, ప్రజా సంఘాల నాయకులతో పత్రిక పత్రికా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు పంబల్ల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ నిన్న సంగారెడ్డి %వీశ్రీఖ% చింత ప్రభాకర్ జిల్లా కలెక్టర్ గారిని కలిసి సదాశివపేట మండలం లోని గ్రామాల రైతుల భూములను పరిశ్రమలు పేరిట తీసుకోవడం అన్యాయమని వారి దృష్టికి తీసుకెలడని హర్షిస్తున్నాం. అదేవిధంగా నియోజకవర్గంలోని కంది, సంగారెడ్డి, కొండాపూర్ మండలలో వివిధ గ్రామాల్లో గత ప్రభుత్వంలో కూడా ఇదేవిధంగా అన్యాయంగా నిరుపేద రైతుల భూములను క్రషర్ల పేరిట, ల్యాండ్ పులింగ్, ప్రభుత్వ అవసరాల కోసం అని తీసుకోవడం జరిగింది. వాటి విషయం కూడా స్పందిస్తే బాగుంటుందని నియోజకవర్గ రైతులే కావున వారి పక్షాన కూడా ఇప్పటికైనా ఎమ్మెల్యేగా స్పందించి వారికి న్యాయం చేయాలని అంబేద్కర్ యువజన సంఘం తరపున ఎమ్మెల్యే గారిని కోడం జరుగుతుంది ఈ సమావేశంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు మోహన్ రాజ్, ఉపాధ్యక్షులు మన్నె నవీన్,, జె. గోపాల్, మచ్చేందర్,. నరసింహారెడ్డి, ఎం.నవీన్, సురేష్,రాజు తదితరులు పాల్గొన్నారు

# నారాయణఖేడ్ మండల్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 12 (అఖండ భూమి న్యూస్):** రేపుశ్రీ నల్ల పోచమ్మ బోరంచ పోచమ్మ అమ్మవారి బోనాలు బండ్ల ఊరేగింపు ఓం శ్రీమాత్రే నమః శ్రీ నల్ల పోచమ్మ తల్లి దేవస్థానం గ్రామం బోరంచ ఆషాడ మాస%శీ% పురస్కరించుకొని అమ్మవారికి ఆషాడ మాస బోనాలు ఆదివారం నాడు ఉదయం అమ్మవారికి విశేష సుగంధ ద్రవ్యాలతో పంచామృత అభిషేకం మహా మంగళహారతి ఉదయం 9 గంటల 45 నిమిషాలకు గ్రామ ప్రజలచే బోనాల ఊరేగింపు మరియు 12 గంటలకు మహా అన్నదాన ప్రసాద వితరణ నిర్వహించబడును కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి దివ్య ఆశీస్సులు పొందగలరు ఓం శ్రీమాత్రే నమః

## రంగారెడ్డి: బిసి వసతి గృహాన్ని తనిఖీ చేసిన అధికారి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 12 (అఖండ భూమి న్యూస్):** సంగారెడ్డి పట్టణంలోని బిసి బాలుర వసతి గృహాన్ని జిల్లా అధికారి జగదీష్ శుక్రవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు విద్యార్థులతో మాట్లాడారు భోజనం ఎలా ఉంది అని అడిగి తెలుసుకున్నారు రాత్రి సమయంలో వసతిగృహంలో ప్రత్యక్షంగా చదివించారు చదివించాలని వార్డెన్ కు సూచించారు కార్యక్రమంలో వసతి గృహ అధికారులు పాల్గొన్నారు

## సంగారెడ్డి శ్రీ వైకుంటపురంలో సుదర్శన నరసింహ హెూమం





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 12 (అఖండ భూమి న్యూస్):** సంగారెడ్డి పట్టణంలోని శ్రీ వైకుంటపురంలో సుదర్శన నరసింహ హెూమం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. దేవాలయ ప్రధాన అర్చకులు కాదండై వరదాచార్యులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. అనంతరం ఆలయ పూర్వవీధుల మీదుగా వెంకటేశ్వర్ స్వామి పల్లకి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు భక్తులు జై శ్రీరామ నారాయణ జై శ్రీ రమన్నారాయణ అంటూ పెద్ద ఎత్తున నమస్మరణ చేశారు.

# నేడు దోమకొండకు షబ్బీర్ అలీ రాక...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 12 (అఖండ భూమి న్యూస్):** దోమకొండ మండల కేంద్రంలో ఆదివారం జరిగే మహంకాళి బోనాల జాతరకు జరిగే ఉత్సవాలకు హాజరైతునట్లు దోమకొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం మధు ముదిరాజ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఏటా సికింద్రాబాద్ లో జరిగే మహంకాళి బోనాల జాతర రోజునే దోమకొండలో ఉజ్జయిని మహంకాళి (చాముండేశ్వరి) బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఉత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వ సహాయారుడు షబ్బీర్ అలీ ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారిని దర్శించుకుంటారని అన్నారు. ఈ ఉత్సవాలకు దోమకొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో హాజరుకావాలని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు.

## నారాయణఖేడ్ ఎమ్మెల్యేకు బోనాల పండుగ ఆహ్వాన పత్రిక



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 12 (అఖండ భూమి న్యూస్):** నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలో ఎమ్మెల్యే స్వగృహంలో శనివారం కీడు శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవరెడ్డిని తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు నారాయణఖేడ్ ఆర్టీసీ డిపో మేనేజర్ మంత్రి పొన్నం ప్రభాకర్ నిర్వహణలో జరగనున్న ఆషాడ మాసం బోనాల పండుగ ఆర్టీసీ శాఖ తరపున ఆహ్వానం పత్రిక అందజేయడం జరిగింది.

# కేతకి సంగమేశ్వర ఆలయాన్ని దర్శించిన ఎమ్మెల్సీతీన్మార్ మల్లన్న

జహీరాబాద్ కాంసెన్సీ



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 12 (అఖండ భూమి న్యూస్):** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ కాంసెన్సీ లో ఉన్నటువంటి జీరా సంగం కేతకి సంగమేశ్వర ఆలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పూజలు చేసుకొని పూజారులతో మాట్లాడి వెళ్లిపోయారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరికలు




**బాల్కొండ నియోజకవర్గం జూలై 12 (అఖండ భూమి న్యూస్):** భీంగల్ మండలం చేంగల్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ శోభన్ మరియు ఆయన భార్య బీఆర్ఎస్ పార్టీ భీంగల్ మండలం మహిళా అధ్యక్షురాలు లావణ్య ఈరోజు బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజాకర్షక పాలనకు ఆకర్షితులై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఈర్ని చూసి ఈరోజు కాంగ్రెస్ నాయకత్వంలో ప్రజాసేవ చేయడానికి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. ముత్యాల సునీల్ కుమార్ వారికి కాంగ్రెస్ పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేసే పార్టీని మరింత పటిష్టం చేయాలని వారికి సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కన్నె సురేందర్ ప్రేమలతో జిల్లా నాయకుడు కుంట రమేష్ టౌన్ ప్రెసిడెంట్ జేజే నర్సయ్య పర్స అనంతరావు కేఎస్ రవీందర్ భోజ గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కామ్రేడ్ బాశెట్టి గంగారాం19 వర్ధంతి వేడుకలు




నివాళులు అర్పించిన కమ్యూనిస్టు నాయకులు

**బెల్లంపల్లి జూలై 12 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో భాశెట్టి గంగారాం విజ్ఞాన్ భవన్ లో పట్టణ సహాయ కార్యదర్శి కామ్రేడ్ బొల్లం తిలక్ అంబేద్కర్ అధ్యక్షతన కామ్రేడ్ బాశెట్టి గంగారాం 19వ వర్ధంతి వేడుకలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ చిప్ప నరసయ్య,అలాగే ఐఐటియుసి బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్,కామ్రేడ్ బాశెట్టి గంగారాం, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా చిప్ప నరసయ్య మాట్లాడుతూ...ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో భారత కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో ప్రధానమైనటువంటి భూమిక గంగారం పోషించారు,అలాగే గిరిజన ఆదివాసి గోండు,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజానీకానికి విప్లవకారుడైనటువంటి కొమరం భీమ్ ను పోలీసులకు పట్టిచ్చినటువంటి విప్లవ ద్రోహి మడావి కుద్దును ఆనాటి భారత కమ్యూనిస్టు పార్టీ నిర్ణయం మేరకు గొరిల్లా కమాండర్ అయినటువంటి గంగారం మడావి కుద్దును మట్టి కరిపించడం జరిగింది,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు గంగారం మూడు దఫాలు జిల్లా కార్యదర్శిగా వ్యవహరించారన్నారు.బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్ గారు మాట్లాడుతూ.. 1962 నుండి 1965 వరకు ఎమ్మెల్సీగా గంగారం సేవలందించారని గుర్తు చేశారు. బెల్లంపల్లి డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ గా బెల్లంపల్లి ప్రజానీకానికి ఎనలేని సేవ చేశారని తెలిపారు.అలాగే ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొంకుల రాజేష్ మాట్లాడుతూ..పోశెట్టి మరణాంతరం జరిగినటువంటి ఎన్నికల్లో భారీ మెజారిటీతో గంగారం ఘన విజయం సాధించి ఆసిఫాబాద్ ప్రెసిడెంట్ గా పదవి చేపట్టడం జరిగిందన్నారు.గంగారం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ సెంట్రల్ చీఫ్ వైస్ ప్రెసిడెంట్ గా పదవులను అలంకరించారని,సింగరేణి కార్మికుల అక్రమ చార్జిషీటు లకు,అక్రమ డిస్మిస్ లకు వ్యతిరేకంగా కన్సోలేషన్ ప్రొసీడింగ్ ద్వారా డిస్మిస్ అయిన కార్మికులకు తిరిగి ఉద్యోగాలు ఇప్పించిన ఘనత గంగారంది అన్నారు.1952 నుండి 1982 వరకు న్యాయ పోరాటం ద్వారా బెల్లంపల్లి చంద్రవెల్లి గ్రామ ప్రజానీకానికి ఓటు హక్కు ప్రసాదించి మొట్టమొదట సర్పంచ్ గా భారత కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిని గెలిపించిన ఘనత గంగారం ది,కనుక యావత్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు గంగారం దయనందిన జీవితం కోసం తెలుసుకుని ప్రజాసేవకై నిత్యం వారు పరితంపించిన్న తీరుతెన్నులను ఆదర్శప్రాయంగా తీసుకొని ప్రజా నిస్వార్థ సేవకు కంకణ బద్దులై నిత్యం ప్రజా పోరాటాలను నిర్మించడంలో ముందు వరుసలో ఉండాలని ఏఐటీయూసీ భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు పునికి పుచ్చుకోవాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ, బికేఎంయు జిల్లా కార్యదర్శి గుండా చంద్రమాణిక్యం,ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి కొండు బాణేష్, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు బొల్లం సోనీ,పట్టణ కౌన్సిల్ సభ్యులు గోలేటి రాజలింగు,బండారి శంకర్,బూర్ల సమ్మన్న,గుండా ప్రశాంత్,నస్పూరి సందీప్,నాయకులు గుండా శంకర్,కొండు సాయికుమార్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించడం జరిగినది...

# పెండింగ్ బిల్లుల చెల్లింపుకు గత కేబినెట్లో తీసుకున్న నిర్ణయం ప్రకారం 700 కోట్ల నిధులను విడుదల చేయాలి

పిఆర్సి ని వెంటనే ప్రకటించాలి...

టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు అనిల్ కుమార్ డిమాండ్...




**సదాశివ నగర్ జూలై 12 (అఖండ భూమి న్యూస్):** పెండింగ్ బిల్లుల కోసం గత క్యాబినెట్లో తీసుకున్న నిర్ణయం మేరకు వెంటనే 700 కోట్ల రూపాయల నిధులను విడుదల చేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చెకినాల అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం నాడు కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల కేంద్రంలో పిఎస్ హెచ్ఎం పోస్టులు ప్రాథమిక పాఠశాలకు కేటాయించి బీఈడీ, టిటిసి అర్హదగల ఇద్దరికీ పదోన్నతులు కల్పించాలని కోరారు. ఉపాధ్యాయుల పనితీరును పర్యవేక్షించడానికి ఉపాధ్యాయులనే నియమించడం మానుకోవాలని అన్నారు. ప్రత్యేక పర్యవేక్షణ అధికారుల నియమకం చేపట్టాలని డిమాండ్ చేశారు. విద్యను విధ్వంసం చేసే విధానాలు మానుకోవాలని కోరారు. అందరికీ సమాన అందించడమే ప్రభుత్వ ధ్యేయంగా పనిచేయాలని సూచించారు. రెండు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న అన్ని రకాల బిల్లును తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల కాంట్రిబ్యూషన్ లేకుండా ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఉద్యోగుల నుండి నగదు సేకరించడం ఇదేరకమైన మోసంగా ఆరోపించారు. జిల్లాలో జరుగుతున్న ఉపాధ్యాయుల సర్దుబాటులో నిబంధనలకు విరుద్ధంగా ఉపాధ్యాయులను మారుమూల గ్రామాల నుండి జిల్లా కేంద్రానికి బదిలీ చేయడం చట్ట విరుద్ధమని అన్నారు. ఇలాంటి విధానాలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు పొదుపు చేసుకునే జిపిఎఫ్, టీజీ ఎల్ఐసి మొత్తాల నుండి లోన్లు, పార్టీ ఫైనల్స్ పొందలేని పరిస్థితులు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం పిఆర్సిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఉపాధ్యాయుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చింతల లింగం, ప్రధాన కార్యదర్శి చింతల శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శిలు ప్రకాష్, సోలేటి నారాయణ, నరేందర్, కృష్ణ, కృష్ణమూర్తి, రాజశేఖర్, కృష్ణ, శ్రీధర్ రెడ్డి, మద్దూరు మండల అధ్యక్షుడు బాబయ్య, మాచారెడ్డి మండల ప్రధాన కార్యదర్శి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు....

# అధికారానికి దూరమై ఆగమాగం అవుతున్న హరీష్ రావు

భువనగిరి ఎంపీ చామల ఆరోపణ...




**ఆలేరు జూలై 12 (అఖండ భూమి న్యూస్):** గత పది సంవత్సరాలు వివిధ మంత్రి హెూదాలలో పనిచేసిన హరీష్ రావు తన పదవిపోయి 18 నెలలు అయ్యేసరికి విచిత్రంగా మాట్లాడుతూ, వింత వింతగా ప్రవర్తిస్తున్నారని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. శనివారం నాడు హైదరాబాదులోని గాంధీభవన్ లో ఏర్పాటు చేసిన విలేకరి సమావేశంలో ఆయన మాట్లాడుతూ హరీష్ రావు అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేసి, సమావేశాలలో తమ పార్టీకి సరైన సమయం ఇవ్వాలని కోరడం ఏకపాత్రాభినయంగా ఉందని చలోక్తులు విసిరారు. గోదావరి, కృష్ణా జలాలపై మాట్లాడడానికి తమ పార్టీ సిద్ధంగా ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ నాయకులకు అవగాహన లేదని ఆరోపిస్తున్న హరీష్ రావు విచక్షణ కోల్పోయి మాట్లాడుతున్నారని ఆరోపించారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలన, ఏడాది కాంగ్రెస్ పాలనపై చర్చ రావాలని ఎంపీ చామల హరీష్ రావుకు సవాల్ విసిరారు. 100 మంది రండి చర్చించుకుందాం అని అన్నారు. నీటిపారుదల శాఖ మాత్రమే కాకుండా నీళ్లు, నిధులు, నియామకాలపై చర్చకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని చెప్పారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా గత పదేళ్ల కేసీఆర్ పాలన కొనసాగిందని మండిపడ్డారు. నీళ్లు, నిధులు నియమకాలను తుంగలో తొక్కి, తెలంగాణ ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. పదేళ్ల పాలల్లో బిఆర్ఎస్ నేతలు చిత్తశుద్ధితో పనిచేస్తే తెలంగాణ అప్పులకుప్పగా మారేది కాదు అని అన్నారు. పదేళ్ల పసిపాప ఎందుకు చిక్కిపోయింది, ఎందుకు ఐసీయూలో చేరాల్సి వచ్చిందో ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. గోదావరి బడకచర్ల అంశం తెచ్చి, ఆంధ్ర, తెలంగాణ సెంటిమెంట్ను రెచ్చగొట్టాలని పిచ్చి ఆలోచనలు బిఆర్ఎస్ నేతలు ముందుకు సాగుతున్నారని మండిపడ్డారు. బిఆర్ఎస్ నేతలను 70ఎంఎం లో చూపిస్తామని అన్నారు. మిగులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రం ఎందుకు అప్పులపాలయిందో ప్రజలే ప్రకటిస్తారని తెలిపారు. ముఖ్యమంత్రి, మంత్రులను దూషించి వాస్తవాలకు దూరంగా బుర్రకథలు, హరికథలు చెప్పుకుంటూ స్పీకర్ని సైతం దూషిస్తే మైకులు ఎందుకు కట్ చేయాలో చెప్పాలని నిలదీశారు. పదేళ్ల పాలన గురించి మీరు, ఏడాదిన్నర పాలన పై మేము స్పష్టత ఇచ్చేందుకు ప్రజల మధ్యకు రావాలని సవాల్ విసిరారు. నీళ్ల కోసం పోరాటం చేసినప్పుడు కృష్ణ పరిపాక ప్రాంతం 68 శాతం తెలంగాణలో ఉన్నప్పుడు, అప్పుడు గాడిద పళ్ళు తోమారా అని ప్రశ్నించారు. 811 టిఎంసిల ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నపుడు కేటాయించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టులుపూర్తి చేయకుండా 22 కోట్ల రూపాయల ప్రచారం కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం దుర్వినియోగం చేసిందని ఆరోపించారు. 2009 టీఎంసీల నీటిని కాపాడుకుంటామని ప్రజలకు చెబుదాం రండి అని హరీష్ కు సూచించారు. తెలంగాణను సస్యశ్యామలంగా చేద్దామన్న ధ్యాస బిఆర్ఎస్ నేతలకు లేదని అన్నారు. నీళ్ల విషయంలో ఆంధ్ర ప్రాంతం వాళ్లు అన్యాయం చేస్తే, బిఆర్ఎస్ పార్టీ ద్రోహం చేసిందని ఆరోపించారు. తెలంగాణకు 968, ఆంధ్రకు 511 టిఎంసీల వాటను కేటాయించినట్లు తెలిపారు. 10లలో 968 టీఎంసీలను వాడుకునే ప్రయత్నం బిఆర్ఎస్ ప్రభుత్వం చేయలేదని విమర్శించారు. తెలంగాణలో ఉన్న ఆర్థిక మనలను తీసుకెళ్లి కాళేశ్వరంపై పెడితే అది కూలేశ్వరం ప్రాజెక్టుగా అయిందని చలోక్తులు విశారు. పదేళ్ల దౌర్భాగ్య పాలన చేసి, వివరణ పేరుతో కాంగ్రెస్ పార్టీపై బురద జల్లే ప్రయత్నం చేయడం సమంజసం కాదని అన్నారు. బనకచర్ల పేరుతో రేవంత్ రెడ్డి చంద్రబాబు శిష్యుడు అంటూ పనికిమాలిన ఆరోపణలు చేయడం మానుకోవాలని హితువు పలికారు. ప్రజా సమస్యలపై పోరాటం చేయలేని కెసిఆర్ కు ప్రతిపక్ష హెూదా ఎందుకు అని నిలదీశారు. కెసిఆర్ కు బదులు మీరన్న ప్రతిపక్ష హెూదా తీసుకోని చర్చకు రావాలని హరీష్ రావుకు సలహా ఇచ్చారు. నీళ్ల పని అయిపోయింది, నిధులు ఇష్టానుసారం దోచుకున్నారు, నియమకాల గురించి మాట్లాడితే గ్రూప్ 1, గ్రూప్ 2 ఉద్యోగాలు ఇస్తే నిరుద్యోగులు హైదరాబాదు రోడ్లపై తిరిగే పరిస్థితి ఉండేది కాదని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ లోపాలను వెతకడానికి తమ ప్రభుత్వానికి ఆరు నెలల సమయం పట్టిందని అన్నారు. రేవంత్ రెడ్డి పోరాట పటిమ ఎంతో ఫామ్ హౌస్ లో పడుకున్న కేసీఆర్ను అడుగు అని హరీష్ రావుకు సలహా ఇచ్చారు. బిఆర్ఎస్ నేతల ఏకాభిపాత్రాభినయం చూపించడానికి అసెంబ్లీలో 70 ఎంఎం తెరవేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. అధికారం ఉన్నప్పుడు, అధికారం లేనప్పుడు కూడా కేసీఆర్ అండర్ గ్రౌండ్ లో దాక్కున్నారని ఆరోపించారు. రాజకీయాల్లో నేను ఉన్న అని నిరూపించుకోవడానికి కవిత తాపత్రయం పడుతుందని అన్నారు. సామాజిక న్యాయానికి తరలిపోయింది కాంగ్రెస్ పార్టీ అని వివరించారు. తెరచాటున కవిత డ్రామాలు ఆడితే ప్రజలు నమ్మే స్థితిలో లేరని చెప్పారు....

# పోలీస్ స్టేషన్ ను పరిశీలించిన సిపి...





**బొమ్మలరామారం జూలై 12 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ను శనివారం నాడు రాచకొండ పోలీస్ కమిషనర్ జి సుదీర్ బాబు, భువనగిరి డిసిపి అక్షయ యాదవ్, భువనగిరి ఏసీపీ రాహుల్ రెడ్డి లో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు పోలీసుల పనితీరును ప్రజల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుండి అందిన ఫిర్యాదులను సత్వర పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.....

## చిన్నారుల నృత్య ప్రదర్శనకు ముగ్దులు అయిన బీర్ల దంపతులు



**ఆలేరు జూలై 12 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని పద్మావతి గార్డెన్లో శనివారం నాడు వేణు డాన్స్ అకాడమీ నిర్వాహకులు వేణు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, బీర్ల ఫౌండేషన్ చైర్మన్, బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల అనిత లు ముఖ్య అతిథులుగా హాజరై చిన్నారుల నృత్య ప్రదర్శనను తిలకించారు. ఈ సందర్భంగా వారు చిన్నారులను ఉద్దేశించి మాట్లాడుతూ చిన్నతనంలోనే అత్యుత్తమ ప్రతిభ కనబరచడం గొప్ప విషయంగా అభివర్ణించారు. వారికి తర్ఫీదు ఇవ్వడంలో డ్యాన్స్ మాస్టర్ వేణు చేస్తున్న కృషిని కొనియాడారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో క్రీడలు, నృత్యాలు, కళా రంగంలో అనేక అవకాశాలు ఉన్నాయని చెప్పారు. విద్యార్థులు విద్యతోపాటు తాము ఎన్నుకున్న రంగంలో తర్ఫీదు పొంది ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎంఏ ఎజాజ్, మహిళ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు పాము అనిత, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు....

అఖండ భూమి

ఆదివారం 13-07-2025

# ప్రపంచ దేశాలకు శత్రువుగా మారుతున్న అమెరికా అధ్యక్షులు ట్రంప్

ట్రంపు విధానాలకు నిరసనగా బ్రెజిల్ లో పెద్ద ఎత్తున ఆందోళనలు....

అమెరికా అధ్యక్షుడు దిష్టిబొమ్మలు దహనం...




**ఆలేరు జూలై 12 (అఖండ భూమి న్యూస్):** సోఫాలో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంపు విధిస్తున్న దారుణమైన తారీకు వ్యతిరేకంగా ప్రజల్లో పెద్ద ఎత్తున ఆగ్రహ ఆవేశాలు పెరిగి నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వేలాది మంది నిరసనకారులు వీధుల్లోకి వచ్చి ఆందోళన చేపట్టడం గమనార్హం. డోనాల్డ్ ట్రంపు ప్రజల శత్రువు అంటూ ప్లే కార్డులు ప్రదర్శించారు. అనేకచోట్ల ఆయన దిష్టిబొమ్మలతో ర్యాలీలు నిర్వహించి, దహనం చేశారు. చిన్న అమెరికా దేశాల నుండి వచ్చే దిగుమతులపై 50% సుంకం విధిస్తామని ట్రంప్ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. అమెరికా అధ్యక్షుడు ప్రకటన తర్వాత ప్రజల్లో ఆందోళనలు ఒక్కసారిగా పెరిగాయి. పాలిస్తా అవెన్యూలో ఆందోళనకారులు ఆయన దిష్టిబొమ్మతో ఊరేగింపు జరిపారు. ట్రంప్ టారిఫ్లకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం అనేకచోట్ల ట్రంప్ దిష్టిబొమ్మలను దహనం చేశారు. సావు ఫాలో లో జరుగుతున్న ఆందోళనలో నిరసనకారులు అధిక సంఖ్యలో గుమి కూడారు. ట్రంపు తీవ్రంగా తప్పుపట్టారు. ట్రంపు, బ్రెజిల్ మాజీ అధ్యక్షులు బొల్సనాలతో పోలివున్న ఫేస్ మాస్కులను ధరించి, ఆందోళనకారులు నిరసన వ్యక్తం చేశారు. సోషల్ మీడియా మూమెంట్స్ యూనియన్ ఈ ఆందోళన నిర్వహించడం గమనార్హం. న్యాయమైన ఆర్థిక విధానాలపై డిమాండ్ చేశారు. ప్రజలను పణంగా పెట్టి బిలియనీర్లను రక్షించడాన్ని తప్పు పట్టారు. 2022 ఎన్నికలలో ఓటమికి సంబంధించిన విషయంలో అభియోగాలు ఎదుర్కొంటున్న బ్రెజిల్ మాది అధ్యక్షులు బోల్సన్న ఆరో ప్రస్తుతం విచారణ ఎదుర్కొంటున్నారు. దీనిని వ్యతిరేకిస్తూ ట్రంప్ టారిఫ్ వరకు తినలేపారు అని నిరసనకారులు ఆరోపిస్తున్నారు....

## బట్టి పిఆర్ఓ రామకృష్ణను పరామర్శించిన ఎంపీ, ఎమ్మెల్యేలు



**యాదగిరిగుట్ట జూలై 12 (అఖండ భూమి న్యూస్):** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి యాదగిరిగుట్టలోని తన నివాసంలో విశ్రాంతి పొందుతున్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పిఆర్వో దుడుక రామకృష్ణను శనివారం భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యలు పరామర్శించారు. రోడ్డు ప్రమాద సంఘటనకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి, పిసిసి సభ్యులు తంగేళ్లపల్లి రవికుమార్, యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షుడు బంధారపు బిక్షపతి, మాజీ కౌన్సిలర్ ముక్కర్ల మల్లేష్, మాజీ ఉపసర్పంచ్ గుండ్లపల్లి భరత్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు పాండవుల సత్య ప్రకాష్, కళ్ళెం జహంగీర్, ఇంజ నరేష్, ప్రశాంత్, కోల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.....

# అంతర్జాతీయ మనం బుక్ ఆఫ్ రికార్డు అవార్డు, భారత్ యూత్ ఐకాన్ నేషనల్ అవార్డు అందుకున్న బండారి










**ఆలేరు జూలై 12 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని మంతపురి గ్రామానికి చెందిన బండారి ప్రసాద్ ముదిరాజ్ తన విధులను భాగంగా పోలీసు ఉద్యోగం చేస్తూనే, తాను ఉద్యోగం సాధించడానికి పడిన కష్టం మరో నిరుపేద విద్యార్థి పడొద్దు అనే ఉద్దేశంతో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ పోలీస్ ఉద్యోగాల కోసం విద్యను అభ్యసించే వారి కోసం 2023లో సైనిక్ గ్రూపును స్థాపించి, ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలోని నిరుపేద విద్యార్థులను ఉత్తేజపరుస్తూ, వాట్సాప్ మద్యమం ద్వారా 8000 మందికి పైగా ఉచిత ఆన్లైన్ క్లాసులు, స్టడీ మెటీరియల్స్, ప్రాక్టీస్ పేపర్లను అందుబాటులో ఉంచారు. పేద పుస్తకాలు, షూస్ కొనుక్కోలేని పేద విద్యార్థులకు దాతల సహకారంతో సమకూర్చుతూ ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారు. నేటి వరకు 175 మంది భారత రక్షణ దళం, రాష్ట్ర పోలీసు ఉద్యోగాలను ప్రసాద్ ముదిరాజ్ సహకారంతో సాధించడం గొప్ప విషయం. ప్రతి రెండు నెలలకు ఒకసారి 30 మందికి ఉచిత శిక్షణ, భోజన, వసతి సౌకర్యం కల్పిస్తూ దేశ సైనికులుగా తీర్చిదిద్దుతున్న ప్రసాద్ ముదిరాజ్ సేవలను గుర్తించిన మనం ఫౌండేషన్ ఆఫ్ ఇంటర్నేషనల్ వారు సైనిక గ్రూపు ఫౌండర్ అయినా ప్రసాదు ముదిరాజును ఇంటర్నేషనల్ మనం బుక్ ఆఫ్ రికార్డ్, భారత్ యూత్ ఐకాన్ నేషనల్ అవార్డును హైదరాబాదులోని త్యాగరాయ గానసభలో అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మనం ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ చక్రవర్తి, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నేరెళ్ల మల్యాద్రి, మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల చారి, సిఐ పురుషోత్తం, సైనిక గ్రూప్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు....

**ప్రసాద్ ముదిరాజును అభినందించిన ఎమ్మెల్యే ఐలయ్య....**

పేదరికం నుండి వచ్చి పోలీస్ ఉద్యోగం సాధించిన బండారి ప్రసాద్ ముదిరాజ్ అనేకమంది పేద విద్యార్థులకు అండగా నిలుస్తూ ఎంతో మందిని రక్షణ రంగం, పోలీసు శాఖలోకి వెళ్లే విధంగా ప్రోత్సహించడం గొప్ప విషయం అని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ప్రసాద్కు జాతీయ అవార్డు రావడానికి ఆయన ఆస్వాదించారు. ప్రసాద్ చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు నిలుస్తుందని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు అందుకొని అనేక మందికి ఆదర్శంగా నిలిచేందుకు ప్రసాదు ముదిరాజ్ కృషి చేయాలని ఆకాంక్షించారు. ఆలేరు సి.ఐ కొండలరావు, ఎస్సై నవీన్, ఇతర పోలీసు సిబ్బంది, తదితరులు ప్రసాద్ ముదిరాజును అభినందించారు....

## మెడిసిటీ హాస్పిటల్, ఘనపూర్, మేడ్చల్, లయన్స్ క్లబ్ ఆఫ్ రామాయంపేట స్నేహబందు ఆధ్వర్యంలో మెగాఉచిత వైద్య శిభిరం






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 12 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని బతుకమ్మ కుంట ఉర్దూ భవన్ ఫంక్షన్ హాల్ దగ్గర ఉదయం 09గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచిత వైద్య శిబిరం శనివారం నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిభిరంలో బీపీ, షుగర్ పరీక్షలు మరియు కంటి పరీక్షలతో పాటు చెవి,ముక్కు,గొంతు,వరిబీజము,బీజకుట్టు, గడ్డలు,కనథులు,థైరాయిడ్ గడ్డలు,గర్భసంచికి సంబంధించిన సమస్యలు,కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు,చర్మ సమస్యలు,మోకాళ్ళ నొప్పులు,నడుము నొప్పులు, ఊపిరితిత్తుల సమస్యలపై శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో దాదాపు 387 మంది పాల్గొన్నారు. 80 వేల రూపాయల విలువ గల మందులు ఉచితంగా పంపిణీ చేయటం జరిగింది. 65 మంది కంటి శాస్త్ర చికిత్స (ఆపరేషన్) త్వరలోనే ఉచితంగా చేస్తామని ఆసుపత్రి నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్నేహబంధు హెల్త్ క్యాంప్ చైర్పర్సన్ దామోదర్ రావు, సభ్యులు హనుమంతరావు, బాలరాజు, శ్రీకాంత్, సాయి, సందీప్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## పార్థివ దేహం పై పూలమాలలు నివాళులు అర్పించిన గోంగిడి



**జూలై 12 (అఖండ భూమి న్యూస్):** బొమ్మలరామారం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాంపల్లి భాస్కర్ గౌడ్ శనివారం నాడు మరణించిన విషయం తెలుసుకున్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి ముటా కుట్టిన భాస్కర్ నివాసానికి వెళ్లి ఆయన పార్థివ దేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం భాస్కర్ కుటుంబ సభ్యులను పరామర్శించి, మనో ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మృతుని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు...

# కల్తీ ఆయిల్ పై చర్యలు ఏవీ?

జిల్లా కేంద్రములో విచ్చలవిడిగా అమ్మకాలు

బ్రాండెడ్ కంపెనీల స్టిక్కర్లు అతికించి కల్తీ ఆయిల్ విక్రయస్తున్నారా?

చోద్యం చూస్తున్న ఫుడ్ సేఫ్టీ విభాగం...

తూ తూ మంత్రంగా తనిఖీలు

మధ్యతరగతి ప్రజలే లక్ష్యంగా కొనసాగుతున్న వ్యాపారం.....





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 12 (అఖండ భూమి న్యూస్):** మధ్య తరగతి ప్రజలే లక్ష్యంగా కొంతమంది దళారులు వంట నూనెలు యదేచ్చగా కల్తీ చేసి మార్కెట్లోకి వదులుతున్నారు. ఏది మంచి నూనె ఏది కల్తీ నూనె అని గుర్తుపట్టలేని స్థితిలో చిరు వ్యాపారులు ప్రజలు సతమత మవుతున్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రములో ఉన్న కొంతమంది ఆయిల్ వ్యాపారులు కల్తీకి పాల్పడుతున్నారని గతములో చాలా వార్తల్లో వెలువడినప్పటికీ అధికారులు మాత్రం తూతూ మంత్రంగా తనిఖీలు చేపడుతున్నారు.

**పేరు లేని ఆయిల్స్....**

కొంత మంది స్వంతంగా ఆయిల్ మిషనరీస్ పెట్టుకొని లూస్ ఆయిల్ అమ్ముతున్నారు. లూస్ ఆయిల్ ప్యాకెట్లపై ఎలాంటి కంపెనీ పేరు కానీ తయారూ చేసిన చిరునామకాని తెలుపకుండానే విక్రయిస్తున్నారు. ప్యాకెట్ల పై ఎక్స్పైయిరీ డేట్ ధరను సూచించే లేబుల్ లేకుండానే అమ్ముతున్నారు. ప్రజల అవసరాన్ని వారు సొమ్ముగా మలుచుకుంటున్నారు.

**కబేళాల నుండి బోన్ ఆయిల్...**

గతములో కామారెడ్డి జిల్లాలో కబేళాల నుండి ఎముకల ఆయిల్ తయారు చేసి విక్రయిస్తున్నారనీ అధికారులు గుర్తించారు. కానీ వారిపై నిఘా పెట్టడం మరిచారని ప్రజలు అంటున్నారు.. మార్కెట్లో ఎ ఆయిల్ తయారు చేస్తున్నారో అనే విషయం తయారు చేసేవారికి తప్ప మిగతా వారికి తెలియదని వాపోతున్నారు.

**జీర్ణ కోశ వ్యాధులు వచ్చే అవకాశాలు...**

వంటనూనెల కల్తీతో జీర్ణ కోశ వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయని గతములో చాలా మంది వైద్యులు ప్రజలను అప్రమత్తం చేశారు. కల్తీ ఆయిల్ తో తయారయిన పదార్థాలను తిన్న వెంటనే చర్మం పై దురదలు ,అలర్జీ వస్తాయని వైద్యులు చెపుతున్నారు.

**చోద్యం చూస్తున్న ఫుడ్ సేఫ్టీ విభాగం...**

ఆహార పదార్థాలు,ఆయిల్ కల్తీల పై కల్తీని అరికట్టేందుకు ఫుడ్ సేఫ్టీ అధికారులు దుకాణాల వైపు కన్నెత్తి చూడటం లేదు. సంబంధిత మున్సిపల్ కమిషనర్లకు తనిఖీ చేసే అధికారం లేదు. ప్రభుత్వం ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్ యాక్ట్ ను అమలు చేస్తున్న అక్రమాలు కొనసాగుతూనే ఉన్నాయి. దీనిపై అధికార ఎలా స్పందిస్తారో వేచిచూడాలి.

## స్పోర్ట్స్ ట్రైనింగ్ సెంటర్స్ ప్రవేశాల కొరకు ఎంపికలు

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 12 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ హైదరాబాద్ వారిచే నిర్వహించబడుతున్న గచ్చిబౌలి స్టేడియం మరియు ఎల్. బి. స్టేడియం స్పోర్ట్స్ ట్రైనింగ్ సెంటర్స్ నందు 2025-26 సం. నకు గాను ప్రవేశాల కొరకై ఎంపికలు నిర్వహించబడుచున్నాయి. గచ్చిబౌలి స్టేడియం నందు హాకి అకాడమికి బాలురు 24, బాలికలు 24 %డ% అథ్లెటిక్స్ అకాడమీకి బాలురు 15, బాలికలు 15 మరియు ఎల్. బి. స్టేడియంనందు హ్యాండ్ బాల్ అకాడమీకి బాలురు 14 %డ% ఫుట్ బాల్ అకాడమీకి బాలురు 24 ప్రవేశాల కొరకు 15-07-2025,16-07-2025 తేదీలలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ గచ్చిబౌలి మరియు ఎల్. బి. స్టేడియం నందు హాజరు కాగలరు.

ఈ ప్రవేశాలలో పాల్గొనే అభ్యర్థులు క్రింద సూచించబడిన నియమ నిబంధనలు అనుసరించి మరియు క్రింద తెలిపిన ధృవపత్రాలతో హాజరు కాగలరని జిల్లా యువజన మరియు క్రీడల అధికారి యం . ఖాసిం బేగ్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

నియమ నిబంధనలు :

1. 12 నుండి 16 సంవత్సరాలు కలిగి ఉండవలెను.
2. తెలంగాణ క్రీడాకారులై ఉండవలెను.
3. %చీూఖీ% సబ్ జూనియర్ నేషనల్, %ూ+ఖీ×% నేషనల్స్ మరియు స్టేట్ అసోసియేషన్ వారు నిర్వహించే స్టేట్ లెవెల్ ఛాంపియన్ షిప్ లలో పాల్గొన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

ధ్రువీకరణ పత్రములు:

1. క్రీడల్లో పాల్గొన్న మరియు విజయం సాధించిన ధ్రువీకరణ పత్రము.
2. స్టడీ సర్టిఫికెట్ స్కూలు/ కాలేజీ నుండి పొందినది.
3. జనన ధ్రువీకరణ పత్రము %వీ=ూ% నుండి కానీ మున్సిపల్ కార్పొరేషన్ నుండి గాని పొందినది.
4. ప్రస్తుతము దిగిన పాస్ పోర్ట్ సైజ్ ఫొటోస్ 10
5. ఆధార్ కార్డు లేదా ఏదయినా నివాస ధ్రువీకరణ పత్రం .

## బీసీలకు స్థానిక ఎన్నికల్లో 42% హర్షణీయం...

కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం..

జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగరాజ్ గౌడ్ ..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, జూలై 12 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేబినేట్ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలల్లో బీసీలకు 42% రిజర్వేషన్ అమలుపై కాంగ్రెస్ పార్టీ నిర్ణయం సాహసోపేతమైనదని జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 42 శాతం బీసీ రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికల వైపు అడుగుపెట్టడం ఒక విప్లవాత్మక నిర్ణయమని ఆయన అన్నారు. కామారెడ్డి లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చిన మేరకు బీసీ డిక్లరేషన్ కట్టుబడి కులగణన చేసిందని గురువారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో బీసీ రిజర్వేషన్ల అమలుకు అవసరమైన ఆర్డినెన్స్ తీసుకురావాలని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం యావత్ బీసీలు స్వాగతించే అంశమన్నారు 2018 చట్టాన్ని సవరించి బీసీలకు న్యాయం చేసే దిశగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం చేసిన ప్రకటనను ఆయన "సామాజిక విప్లవానికి నాంది"గా కొనియాడారు. బీసీ వర్గాల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఇదే నిదర్శనమన్నారు ఏఐసీసీ అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో చేసిన "జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు పెంచాలి" అన్న డిమాండ్ను దేశంలో తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలోనే ప్రజా పాలనలో అమలు చేస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు తెలంగాణ సమాజం, ముఖ్యంగా బీసీ సామాజిక వర్గం, సామజిక న్యాయం కోసం పోరాడుతున్న కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు ఈ చారిత్రాత్మక నిర్ణయాన్ని అమలు పరచేందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,మంత్రివర్గానికి, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీకి, టి పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు

## పలు కార్యక్రమాలలో పాల్గొన్న ప్రభుత్వ విప్ దంపతులు





**యాదగిరిగుట్ట జూలై 12 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థి రాకేష్ బిటెక్ చదువు కోసం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను కోరగా అనుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఐలయ్య తన గౌరవ వేతనం నుండి రాకేష్ ఆర్థిక సహాయం చేశారు. రాకేష్ పితృమూర్తి నగేష్ కంటిచూపు లేకపోవడం బాధాకరమని ఎమ్మెల్యే ఐలయ్య అన్నారు. ఉన్నత చదువుల కోసం విద్యార్థులకు నిరంతరం అండదండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం బొమ్మలరామారం మండల కాంగ్రెస్ నాయకులు రాంపల్లి భాస్కర్ కథ కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం నాడు మరణించిన విషయం తెలుసుకున్న ఆయన హుటాహుటిన భాస్కర్ నివాసానికి వెళ్లి ఆయన పార్థివ దేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, మనో ధైర్యం కల్పించారు. బొమ్మలరామారం మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన గుడికందుల నరేష్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి, బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత శనివారం నాడు నరేష్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ బియ్యాన్ని కాంగ్రెస్ నాయకుల ద్వారా నరేష్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంద్రాజ్ వెంకటేశ్వరరాజు, తదితరులు పాల్గొన్నారు....

## సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం విద్యుత్ షాక్ తో తండ్రి కుమారులు మృతి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 12 (అఖండ భూమి న్యూస్):** విద్యుత్ గతంతో తండ్రి కుమారుడు మృతి చెందిన సంఘటన కొండాపూర్ మండలం గొల్లపల్లి గ్రామంలో శనివారం జరిగింది. గ్రామానికి చెందిన మాణయ్య(46) కుమారుడు వెంకటేష్(22) ఇంటి పైకి ఎక్కి బోరుబావి ఇనుప పైపులు పెడుతుండగా పరమాదవశత్తు ఇంటి ముందర నుంచి పోయే హైటెన్షన్ వైరు తగిలింది. దీంతో తండ్రి కొడుకులు అక్కడికక్కడే మృతి చెందారు గ్రామంలో విషాద ఛాయలు అమలుకున్నాయి

## సంస్కార భారతి ఆధ్వర్యంలో కళాకారులకు సత్కారం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 12 (అఖండ భూమి న్యూస్):** సంస్కార భారతి కామారెడ్డి శనివారం ఆధ్వర్యంలో నటరాజ పూజ (గురుపూజ)కార్యక్రమాన్ని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్ హౌసింగ్ బోర్డ్ నందు నిర్వహించారు. జిల్లాలోని ప్రముఖ జానపద కళాకారులు రెడ్డి రాజయ్య, ప్రముఖ శాస్త్రీయ నృత్య కళాకారులు వంశీ ప్రతాప్ గౌడ్, శాస్త్రీయ సంగీత కళాకారులు సుహాసినికి వారి శిష్యులచే ఘనంగా పూలమాల వేసి శాలువాతో సత్కారించి గురుపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ హైకోర్టు న్యాయవాది నెల్లుట్ల విజయ్ కుమార్ మాట్లాడుతూ, భారతీయ వైభవాన్ని వివరిస్తూ మన దేశ సంస్కృతి సంప్రదాయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ఈనాటి యువతదేనని ఉద్బోధించారు. అధ్యక్షులు డా. సమ్మిరెడ్డి మాట్లాడారు. గురువులను సత్కరించుకోవడం వారి శిష్యుల అదృష్టం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి రాజయ్య బృందం జానపద గేయాలు పాడి అందరినీ ఉర్రూతలూగించారు. వంశీ ప్రతాప్ గౌడ్ శిష్యుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కళాకారిణి సుహాసిని శిష్య బృందం శాస్త్రీయ సంగీతం ఆలపించి శ్రోతలకు ఆహ్లాదాన్ని పంచారు. శిష్యుల ప్రదర్శనలు చూసిన గురువులు గర్వంగా ఉందని శిష్యులను కొనియాడారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి, పాతూరి సత్య ప్రసాద్, సంయుక్త ప్రధాన కార్యదర్శి డా.ఎన్ రాజు, కార్యదర్శులు సాయిబాబా, స్వామి గౌడ్, ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఒక్క లవంగం మీ జీవితాన్నే మార్చేస్తుంది.. ఎలా అంటే?







లవంగం ఆరోగ్యానికి చాలా మంచిది. సుగంధ ద్రవ్యాలలో ఒక్కటైన దీనిని ప్రతి రోజూ ఒకటి తినడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయంట. ముఖ్యంగా ఇది మిమ్మల్ని ఆసుపత్రి వైపుకు మల్లకుండా చేసి మీ జీవితాన్నే ఆనందంగా మార్చుతుందంట. కాగా, అది ఎలానో ఇప్పుడు మనం తెలుసుకుందాం.

ప్రతి ఒక్కరి వంట ఇంట్లో ఉండే దినుసుల్లో లవంగాలు ఒకటి. దీనిలో అనేక ఔషధ గుణాలు ఉన్నాయంట. అయితే ఈ లవంగాన్ని ప్రతి రోజూ ఉదయం ఒకటి నమలడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయని చెబుతున్నారు వైద్య నిపుణులు. ముఖ్యంగా ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్స్ శరీరానికి చాలా మేలు చేస్తాయంట.

ప్రతి రోజు ఒక లవంగాన్ని నమలడం వలన ఇది కాలేయ ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుందంట. అలాగే, లవంగం డిటాక్సిఫైయర్‌గా పనిచేస్తుందంట. ఇందులో ఉండే ఔషధ గుణాలు, ఖనిజాలు పుష్కలంగా ఉంటం వలన ఇవి ఆక్సీకరణ ఒత్తిడి, వాపు సమస్యలను తగ్గిస్తుంది. అదే విధంగా కాలేయ పనితీరును మెరుగు పరిచి, ఫ్యాటీ లివర్ సమస్యను నివారిస్తుందంట.

ప్రతి రోజూ ఉదయం ఒక లవంగాన్ని నమలడం వలన ఇది రక్తంలోని చక్కెరను నియంత్రణలో ఉంచుతుందంట. ఇందులో ఉండే నైగ్రిస్ అనే సమ్మేళనం రక్త కణాలలోని చక్కెరను తొలిగించి, ఇన్సులిన్ ఉత్పత్తి చేసే కణాల పనితీరును మెరుగు పరుస్తుందంట. ముఖ్యంగా టైప్ 2 మధుమేహాన్ని తగ్గిస్తుందంట. అందుకే మధుమేహ వ్యాధి గ్రస్తులు రోజూ ఒక లవంగం తీసుకోవడం చాలా మంచిదంట.

రోజూ ఉదయం ఒక లవంగాన్ని నమలడం వలన ఇది నోటిలో, పేగులలోని జీర్ణ ఎంజైమ్‌ల ఉత్పత్తిని మెరుగు పరిచి, జీర్ణక్రియ సాఫీగా సాగేలా చేస్తుందంట. అలాగే దీనిని మీరు ఆహారంలో చేర్చుకోవడం వలన కూడా కడుపు సంబంధ సమస్యల నుంచి ఉపశమనం కలిగించి, అజీర్ణం, గ్యాస్, కడుపు ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యల నుంచి బయటపడేలా చేస్తుందంట.

ఎముకల ఆరోగ్యానికి లవంగం చాలా మంచిదంట. అందువలన ప్రతి రోజూ ఉదయం ఒక లవంగం తీసుకోవడం వలన ఇది ఎముకలను బలంగా తయారు చేస్తుందంట. అంతే కాకుండ దంత ఆరోగ్యానికి కూడా ఇది చాలా మంచిదంట. లవంగం నమలడం వలన ఇది చిగుళ్ల సమస్యల నుంచి ఉపశమనం కలిగేలా చేస్తుందంట.

# ఉదయాన్నే గోరు వెచ్చటి నీరు తాగితే ఎన్ని ప్రయోజనాలో తెలుసా?







ప్రతి రోజూ ఉదయం ఒక గ్లాస్ గోరు వెచ్చటి నీటితో మీ రోజును ప్రారంభించడం వలన అనేక ప్రయోజనాలు ఉంటాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. జీర్ణక్రియ సాఫీగా సాగడం,రక్త ప్రసరణను మెరుగు పరచడం ఇలా అనేక లాభాలు ఉన్నాయంట. కాగా అవి ఏవో ఇప్పుడు చూద్దాం.

మార్నింగ్ లేవగానే ఒక గ్లాస్ గోరువెచ్చటి నీటితో మీరు మీ రోజును ప్రారంభించడం వలన ఇది శరీరంలోని వ్యర్థాలను తొలిగిస్తుందంట. తలనొప్పి, గొంతు సమస్యలు, ముక్కు దిబ్బడ వంటి సమస్యల నుంచి ఉశమనం కలిగేలా చేస్తుంది. అలాగే బరువు తగ్గడానికి కూడా ఉపయోగపడుతుంది. అందుకే ప్రతి రోజూ ఒక గ్లాస్ గోరు వెచ్చటి నీటిని తాగాలని సూచిస్తున్నారు ఆరోగ్య నిపుణులు.

ఉదయం లేచిన వెంటనే ఒక గ్లాస్ గోరు వెచ్చటి నీరు తాగడం వలన అది మొత్తం ఆరోగ్యంపై సానుకూల ప్రభావం చూపుతుందంట. ముఖ్యంగా జీర్ణక్రియ సాఫీగా సాగేలా చేయడమే కాకుండా మలబద్ధకం, గ్యాస్, ఎసిడిటీ, ఉబ్బరం వంటి సమస్యల నుంచి బయటపడేలా చేస్తుంది. పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. జీర్ణక్రియ సక్రమంగా సాగేలా చేస్తుంది. అందుకే జీర్ణసంబంధ సమస్యలు ఉన్న వారు తప్పకుండా ప్రతి రోజూ ఒక గ్లాస్ గోరు వెచ్చటి నీరు తాగాలంట.

ప్రతి రోజూ ఉదయం ఒక గ్లాస్ గోరు వెచ్చటి నీటితో మీ రోజును ప్రారంభించడం వలన ఇది రక్తప్రసరణను మెరుగుపరుస్తుందంట. అంతే కాకుండా శరీరాన్ని హైడ్రేట్ చేస్తుంది. బాడీ టెంపరేచర్‌ను తగ్గిస్తుంది. రాత్రి సమయంలో జీర్ణక్రియ వలన కోల్పోయిన ద్రవాలను నింపడంలో ఇది ఉపయోగపడుతుంది. దీని వలన డీ హైడ్రేషన్ సమస్య రాదు.

చర్మ ఆరోగ్యానికి గోరు వెచ్చటి నీరు చాలా మంచిది. వీటిని ప్రతి రోజూ తాగడం వలన ఇది చర్మాన్ని నిగారింపుగా తయారు చేస్తుంది.మొటిమలు వంటి సమస్యలను తగ్గిస్తుంది. అలాగే వేడి నీరు శరీరం నుంచి మలినాలను తొలిగించి, చర్మానికి సహజమైన మెరుపును అందిస్తుంది. అదే విధంగా చర్మ సమస్యలు రాకుండా కాపాడుతుందంట.

మనస్సుకు ప్రశాంతత : ప్రతి రోజూ ఒక గ్లాస్ గోరు వెచ్చటి నీరు తాగడం వలన ఇది మనసుకు హాయిని, ప్రశాంతతను ఇస్తుందంట.గోరు వెచ్చటి నీరు తాగడం వలన జీర్ణక్రియ సాఫీగా సాగడం, రక్త ప్రసరణ మెరుగుపడటం వలన ఎలాంటి అనారోగ్య సమస్యలు ఉండవు, దీంతో ఇది మనసుకు కాస్త ప్రశాంతతను ఇస్తుంది. అలాగే రోజు గోరు వెచ్చటి నీరు తాగడం వలన చాలా ఉత్సాహంగా ఉంటారంట.

# పెండింగ్ బిల్లుల చెల్లింపులకు గత కేబినెట్ లో తీర్మానించిన విధంగా ప్రతి నెల 700 కోట్ల నిధులు విడుదల చెయ్యాలి





## పి ఆర్ సి వెంటనే ప్రకటించాలి..

## టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చకినాల అనిల్ కుమార్...

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 12 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ పిఎస్ ,హెచ్ఎం పోస్టులు ప్రాథమిక పాఠశాలలకు కేటాయించి బీఈడీ , టిటిసి అర్హతల కలిగిన వారికి పదోన్నతులు కల్పించాలని తెలంగాణ ప్రోగ్రెస్సివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు చకినాలా అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. టి.పి.టి.ఎఫ్ శనివారం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు చింతల లింగం అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఉపాధ్యాయుల పనితీరును పర్యవేక్షించడానికి ఉపాధ్యాయులనే నియమించడం మానుకొని, పర్యవేక్షణ పోస్టులు మంజూరు చేసి, పర్యవేక్షణ అధికారుల నియామకం చేయాలని డిమాండ్ చేశారు. విద్యను విధ్వంసం చేసే విధానాలను మానుకొని, అందరికీ సమాన విద్యను ప్రభుత్వమే అందించాలని అన్నారు. రెండు సంవత్సరాలుగా పెండింగులో ఉన్న అన్ని రకాల బిల్లులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల కాంట్రిబ్యూషన్ లేకుండా ఉచితంగా వైద్య సేవలు అందించకుండా, ఉద్యోగుల నుండి అమౌంట్ సేకరించడం ఇదోరకమైన మోసం అని అన్నారు. జిల్లాలో జరుగుతున్న ఉపాధ్యాయుల సర్దుబాటులో నిబంధనలకు విరుద్ధంగా ఉపాధ్యాయులను మారుమూల గ్రామాల నుండి జిల్లా హెడ్ క్వార్టర్ కు బదిలీ చేయడం నిబంధనలకు విరుద్ధం అన్నారు. వెంటనే విరమించుకోవాలి, ఉద్యోగులు పొదుపుచేసుకున్న జిపీఫ్, టీజిఎల్ఐసి మొత్తాల నుండి ఇవ్వాళ లోన్ లు పార్టీ ఫైనల్స్ పొందలేని పరిస్థితులున్నాయని అన్నారు. వెంటనే ప్రభుత్వం పి ఆర్ ఎస్ ని ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. కేజీబీవీ ఉపాధ్యాయుల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని, వారిని తక్షణమే రి ఆర్గనైజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. సమాజంలో ఉపాధ్యాయులు సింహ భాగంగా పనిచేయాలి, అంతరాలు లేని సమాజం కోసం ఫెడరేషన్ కార్యకర్తలు విధులు నిర్వహించాలన్నారు. అందరికీ సమాన విద్యను అందించేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని అన్నారు. విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తేనే అన్ని స్కూల్లు బాగుపడుతాయని అన్నారు. ప్రభుత్వాలు విద్యారంగాన్ని విస్మరిస్తే, ఉపాధ్యాయులు ఉద్యమాల్లో ఉంటారని అన్నారు. విద్యారంగా సమస్యలు పరిష్కరించాలంటే ఉద్యమం ఒక్కటే మార్గమని పిలుపునిచ్చారు. ఒక వర్గానికి అనుగుణంగా ఉండే విధంగా తయారుచేస్తున్న విద్యా ప్రణాళికలను నిలిపివేసి, అన్ని జాతుల అభివృద్ధి కోసమా ఉపయోగపడే విద్యను ప్రభుత్వాలు అందించాలని అన్నారు. ప్రయివేట్ స్కూల్లలో ఎలాంటి పర్యవేక్షణ చేయకుండా, ప్రభుత్వ పాఠశాలలను ఉపాధ్యాయులతో పర్యవేక్షణ చేయించడం సరైన విధానం కాదని అన్నారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చింతల లింగం ,చింతల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ. ప్రభుత్వం వెంటనే 10 వేల ప్రాథమిక పాఠశాలలకు ప్రధానోపాధ్యాయుల పోస్టులు మంజూరు చేసి, యస్ జీ టీలకు పదోన్నతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రెండేండ్లులుగా పెండింగులో ఉన్న వేతన సవరణను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమగ్ర కుటుంబ సర్వేలో విధులు నిర్వహించిన వారికి సర్వే అమౌంట్ చెల్లించాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని , 2004 సెప్టెంబర్ కు ముందు నోటిఫికేషన్ల ద్వారా నియమించబడ్డ డీఎస్సీ2003 ఉపాధ్యాయులకు మెమో 57 ను అమలు చేసి ఓ పిఎస్ పరిధిలోకి తేవాలని డిమాండ్ చేశారు.కేజిబీవి సిబ్బందికి చైల్డ్ కేర్ లీవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. నైట్ డ్యూటీ చేసిన సిబ్బందిని ఉదయం 7 గంటలకు రిలీవ్ చెయ్యాలని అన్నారు. వేతనంతో కూడిన మెడికల్ లీవులు ఇవ్వాలని, సమ్మెకలపు వేతనం వెంటనే విడుదల చెయ్యాలని అన్నారు. ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ శాస్త్రీయంగా చేపట్టి, అవసరమున్న పాఠశాలలకు మాత్రమే ఉపాధ్యాయులను కేటాయించాలని డిమాండ్ చేశారు. అన్ని రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థులకు ఉపాధ్యాయులకు అనుకూలంగా ఉన్న టైమ్ టేబుల్ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు చింతల లింగం, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతల శ్రీనివాస్ రెడ్డి, ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ అనిల్ కుమార్ గారు, జిల్లా కార్యదర్శులు ప్రకాష్, సోలేటి నారాయణ, కె.నరేందర్, కృష్ణ, కృష్ణమూర్తి, రాజశేఖర్ కృష్ణ, శ్రీధర్ రెడ్డి, మద్దూర్ మండల అధ్యక్షులు బి. బాబయ్య, మాచరెడ్డి మండల ప్రధాన కార్యదర్శి వెంకటేష్ లు పాల్గొన్నారు.

## కొవ్వును వెన్నలాగా కరిగించే బట్టర్ ఫ్రూట్..!

# ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే అవాక్కే..



ఇది మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గించి.. మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతుంది. తద్వారా రక్తనాళాలు కూడా ఆరోగ్యవంతంగా ఉంటాయి. ఇది గుండె సమస్యలను స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఇందులో విటమిన్ ఇ కెరోటనాయిడ్స్ ఉండటం వల్ల ఇది కంటి ఆరోగ్యానికి, చర్మానికి మేలు చేస్తుంది. ఈ బట్టర్ ఫుడ్ రెగ్యులర్ గా డైట్ లో చేర్చుకోవడం వల్ల డయాబెటిస్ వంటివి కూడా నియంత్రణలో ఉంటాయి. అవకాడో ఆరోగ్యకరమైన, పోషకాలు అధికంగా ఉండే పండు. మార్కెట్లో దీని ధర చాలా ఎక్కువగా ఉంటుంది. అందుకే ప్రజలు దీనిని తినడానికి ఇష్టపడరు. మీరు అవకాడోను క్రమం తప్పకుండా తీసుకుంటే, అది ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను అందిస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఆరోగ్యం బాగుంటే, మీకు డాక్టర్‌తో అవసరమే ఉండదని చెబుతున్నారు. ప్రధానంగా ఇది గుండె ఆరోగ్యానికి తోడ్పడుతుంది. ఇందులో మోనో అన్సాచ్యురేటెడ్ కొవ్వులు ఉంటాయి. ఇది గుండె ఆరోగ్యానికి తోడ్పడుతుంది. అవకాడోలో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఇందులో మోనో అన్‌శాచ్యురేటెడ్ కొవ్వులు ఎక్కువగా ఉంటాయి. అవకాడోలో విటమిన్ వంటి విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. అవకాడోలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. గుండె సంబంధిత వ్యాధుల నుండి రక్షిస్తుంది. అవకాడోలో ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థను మెరుగుపరచుతుంది. బరువు తగ్గాలనుకునేవారికి ఇది బెస్ట్ ఫుడ్. అవకాడో రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. అవకాడోలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. తద్వారా రక్తపోటు అదుపులో ఉంటుంది. అవకాడోలో డైటరీ ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గించి.. మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతుంది. తద్వారా రక్తనాళాలు కూడా ఆరోగ్యవంతంగా ఉంటాయి. ఇది గుండె సమస్యలను స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఇందులో విటమిన్ ఇ కెరోటనాయిడ్స్ ఉండటం వల్ల ఇది కంటి ఆరోగ్యానికి, చర్మానికి మేలు చేస్తుంది. ఈ బట్టర్ ఫుడ్ రెగ్యులర్ గా డైట్ లో చేర్చుకోవడం వల్ల డయాబెటిస్ వంటివి కూడా నియంత్రణలో ఉంటాయి.

## జ్ఞాపక శక్తి కావాలా? అయితే గిన్నెడు

# పెరుగులో అర స్పూన్ ఇది కలిపి తిన్నారంటే..




పెరుగులోని మంచి బ్యాక్టీరియా పేగులను ఆరోగ్యంగా ఉంచుతుంది. అంతేకాదు, ఇందులో విటమిన్ ఎ, విటమిన్ బి12 ( కోబాలమిన్) , పొటాషియం, భాస్వరం, కాల్షియం, ప్రోటీన్, ప్రోబయోటిక్స్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. కానీ కొంతమంది పెరుగును చక్కెరతో కలిపి తీసుకోవడం మీరు చూసే ఉంటారు. ఇలా తీసుకోవడం వల్ల.. పెరుగు ఆరోగ్యానికి మేలు చేస్తుందని అందరికీ తెలిసిన విషయమే. ఇది అనేక రకాల ఆరోగ్య సమస్యల నుంచి రక్షణ కల్పిస్తుంది. ఇందులో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. ఎముకలను బలపరుస్తుంది. పెరుగులోని మంచి బ్యాక్టీరియా పేగులను ఆరోగ్యంగా ఉంచుతుంది. అంతేకాదు, ఇందులో విటమిన్ ఎ, విటమిన్ బి12 ( కోబాలమిన్) , పొటాషియం, భాస్వరం, కాల్షియం, ప్రోటీన్, ప్రోబయోటిక్స్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. కానీ కొంతమంది పెరుగును చక్కెరతో కలిపి తీసుకోవడం మీరు చూసే ఉంటారు. అయితే చక్కెర ఆరోగ్యానికి మంచిది కాదని చాలా మంది దీనిని తీసుకోవడానికి జంకుతుంటారు. కానీ ఈ విధంగా పెరుగుతో కలిపి చక్కెర తీసుకోవడం వల్ల అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పెరుగుతో చక్కెరను కలిపి తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో ఇక్కడ తెలుసుకుందాం..

**పెరుగులో చక్కెర కలిపి తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఇవే..**

పెరుగులో చక్కెర కలిపి తీసుకోవడం వల్ల మానసిక ఆరోగ్యం మాత్రమే కాకుండా శారీరక ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. పెరుగులో చక్కెర కలపడం వల్ల గ్లూకోజ్ స్థాయిలు పెరుగుతాయి. అంతే కాదు పెరుగు, చక్కెర మిశ్రమం రోగనిరోధక శక్తిని పెంచడంలో కూడా సహాయపడుతుంది. పెరుగులో చక్కెర కలిపి తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. అలాగే శరీరం నుంచి విషాన్ని బయటకు పంపడంలో కూడా సహాయపడుతుంది. పిల్లలకు పెరుగు, చక్కెర కలిపిన మిశ్రమాన్ని ఇవ్వడం వల్ల వారి జ్ఞాపకశక్తి పెరుగుతుంది. అలసట, ఒత్తిడి వంటి సమస్యలను కూడా తగ్గిస్తుంది. పెరుగులో చక్కెర కలిపి తీసుకోవడం వల్ల జలుబు, జ్వరం, దగ్గు వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. భోజనం తర్వాత ఒక కప్పు పెరుగులో అర టీస్పూన్ చక్కెర కలిపి తీసుకోవడం వల్ల అసిడిటీ సమస్యల నుంచి సులభంగా ఉపశమనం పొందవచ్చు. ఈ విధంగా పెరుగు తీసుకోవడం వల్ల గుండెల్లో మంట సమస్య వెంటనే తగ్గుతుంది. శరీర ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంటే, పెరుగును చక్కెరతో కలిపి తీసుకోవడం మంచిది. దీని వల్ల శరీరం చల్లబడి, మనస్సు ప్రశాంతంగా ఉంటుంది. పెరుగులో చక్కెర కలిపి తీసుకోవడం వల్ల శారీరక బలం పెరుగుతుంది. మూత్రనాళ ఇన్ఫెక్షన్లతో బాధపడేవారికి పెరుగు, చక్కెర కలిపిన మిశ్రమాన్ని తీసుకోవడం మంచి ఔషధంగా పనిచేస్తుంది. దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఈ సమస్య నుంచి త్వరగా బయటపడవచ్చు. పెరుగులో చక్కెర కలిపి తీసుకోవడం వల్ల గుండె సంబంధిత సమస్యలు తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు.

## ఇలా తెల్ల శనగలు తింటే.. బరువు,

# షుగర్.. రెండూ తగ్గుతాయట..!



సరైన ఆహారం, జీవశైలి మార్పులతో షుగర్ కంట్రోల్‌లో ఉంచుకోవచ్చు. మధుమేహంతో బాధపడే వారు తప్పకుండా ఎంతో జాగ్రత్తగా ఉండాల్సి ఉంటుంది. లేకపోతే ఇతర దీర్ఘకాలిక వ్యాధుల వ్యాధుల బారిన పడే ఛాన్స్ కూడా ఉంది. ముఖ్యంగా కొంతమంది అయితే మధుమేహంతో బాధపడేవారు ఎన్నో రకాల జాగ్రత్తలు తీసుకుంటూ ఉంటారు అయినప్పటికీ రక్తంలోని చక్కర పరిమాణాలు పెరుగుతూ తగ్గుతూ ఉంటాయి. మధుమేహం.. ప్రస్తుతం షుగర్ వ్యాధి కామన్‌గా మారిపోయింది. సరిలేని లైఫ్‌స్టైల్ కారణంగా నేటి రోజుల్లో చాలా మంది ఈ షుగర్ బారిన పడుతున్నారు. ఒక్కసారి షుగర్ ఎటాక్ అయిందంటే.. దానిని పూర్తిగా నిర్మూలించలేం.. కానీ, సరైన ఆహారం, జీవశైలి మార్పులతో షుగర్ కంట్రోల్‌లో ఉంచుకోవచ్చు. మధుమేహంతో బాధపడే వారు తప్పకుండా ఎంతో జాగ్రత్తగా ఉండాల్సి ఉంటుంది. లేకపోతే ఇతర దీర్ఘకాలిక వ్యాధుల వ్యాధుల బారిన పడే ఛాన్స్ కూడా ఉంది. ముఖ్యంగా కొంతమంది అయితే మధుమేహంతో బాధపడేవారు ఎన్నో రకాల జాగ్రత్తలు తీసుకుంటూ ఉంటారు అయినప్పటికీ రక్తంలోని చక్కర పరిమాణాలు పెరుగుతూ తగ్గుతూ ఉంటాయి. రక్తంలోని చక్కర పరిమాణాలు పెరగడంతో పాటు తగ్గడం వంటి సమస్యలకు అనేక కారణాలు ఉండవచ్చు. నిజానికి మంచి ఆహారం తీసుకుంటేనే షుగర్ లెవెల్ ఎల్లప్పుడు కంట్రోల్ గా ఉంటాయి. లేదంటే పెరగడం తగ్గడం వంటి సమస్యలు వస్తాయి. అల్పాహారంలో ఎల్లప్పుడూ తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ కలిగిన ఆహార పదార్థాలు ఎక్కువగా ఉండేటట్టు చూసుకోండి. ఇలాంటివి తింటేనే షుగర్ కంట్రోల్ అవుతుంది. ముఖ్యంగా షుగర్ లెవెల్స్ ఎక్కువగా ఉన్నవారు ప్రతిరోజు తెల్ల శనగలను ఉడికించి తీసుకుంటే మంచి ఫలితాలు పొందుతారు. తెల్ల శెనగల్లు ఐరన్‌తో పాటు పొటాషియం ఎక్కువ, తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువ కలిగి ఉంటాయి. కాబట్టి రోజు తినడం వల్ల డయాబెటిస్ కంట్రోల్ అవుతుంది. తెల్ల శనగలను తినడం వల్ల సులభంగా బరువు కూడా తగ్గొచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇందులో పుష్కలంగా ఫైబర్ లభిస్తుంది. ఇది వెయిట్ లాస్ అయ్యేలా చేస్తుంది. అలాగే తెల్ల శనగలను తినడం వల్ల జీర్ణ క్రియ సమస్యలు కూడా పూర్తిగా తగ్గిపోతాయని నిపుణులు తెలుపుతున్నారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559